ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
వ్యాసాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

Dept. of Information and Public Relations, Hyd. A. P.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 41

మంగళవారం 12-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

బ్రూటాలీ త్రాగండి!
ఇండియా క్లాసింగ్ ఇండస్ట్రీస్ విజయవాడ.
ఆంధ్రప్రదేశ్ మొదటి పెయింట్సు
ఆక్మి ట్రేడ్ పెయింట్స్ విజయవాడ

ధాన్యం దిగుబడి అభివృద్ధి సాధనలో ఆంధ్ర, మద్రాస్ రాష్ట్రాల కృషి సఫలం

రాష్ట్రధాన్యోత్పత్తిదారుల సభలో కేంద్ర మంత్రి రామ్‌సుభాగ్ ప్రశంస

'మాగాణిలో పత్తి, వేరుశనగ పంటలు పండించడం మంచిది"

గుడివాడ, మే 11 :

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నేడిచ్చట ఆంధ్రప్రదేశ్ 'ధాన్యోత్పత్తిదారుల' ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తూ ఒకటి, రెండు, ప్రణాళికల కాలంలో ప్రతి ఎకరాకు హెచ్చుగా వరి పంటను పండించడంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలు మాత్రమే ఎంతో అభివృద్ధిని సాధించినవని చెప్పారు.

ప్రణాళికల కాలంలో దేశం మొత్తంమీద వరివంటరాలు బడినిగురించి విమర్శనాత్మకంగా జరిగిన పర్యాలోచనవల్ల ఈ విషయం తెలియవచ్చిందనుకూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరివంట పరిశోధనలో జరిగిన కృషిని మంత్రి అభినందిస్తూ పెక్కుమంది శాస్త్రజ్ఞులు, విస్తరణ కార్యకర్తల పరిశోధనాంశాలను రైతులకు అందజేసినందువే వరివంటరాలుబడి ఇంత హెచ్చుగా జరిగిందని చెప్పవచ్చునన్నారు.

కేవలం వరివంటనుమాత్రమే ఏకవంటగా పండించడం వాంఛనీయంకాదన్న అభిప్రాయం చిరకాలంగావుందిఅంటూ గత మూడువాలుగు సంవత్సరాలుగా వరివంటతోపాటు పప్పుధాన్యాలు, వచ్చి ఆకుఎరువులనుకూడా పండించే అలవాటు ప్రారంభమైనదన్నారు. అయితే ఈ మధ్యనే పత్తి, నూనెత్తనాలలోని కొరతను భర్తీచేయడానికిగాను మాగాణిలో పత్తి, వేరుశనగకూడా పండిస్తున్నారని, అనుకున్న దానికంటె హెచ్చుగా ఈవంటలు పండించడం జయప్రదం కావడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందనికూడా ఆయన అన్నారు.

1958-59 లో మాగాణిలో పత్తిపండించడం అనేదిలేదు. కాని ఈనాడు కృష్ణాజిల్లాలో 2,500 ఎకరాలలో ఈ వంటను పండిస్తున్నారుు. దీనివల్ల రైతులకు లక్షన్నర రూపాయల రాబడి వస్తున్నదనికూడా మంత్రి చెప్పారు.

మాపొంలను పండించడాన్ని గురించిప్రస్తావిస్తూ ఇవి చాలాభాగం మెట్టలో పండిస్తారని, కాని ఈ మధ్యనుంచి డెల్టాలోను' తదితర ప్రాంతాలలోను కూడా వేరుశనగ పండించవచ్చునని తెలియవచ్చిందన్నారు. అందువల్లనే లక్షన్నర ఎకరాల (నాల్గవ ప్రణాళిక (కింద) మాగాణిలో వేరుశనగని పండింప జేయాలనే నిర్ణయం జరిగిందన్నారు.

ఒక్కొక్క గ్రామం, లేదా కొన్ని గ్రామాలు కలిసి నారుమడులు, నిత్తనాల కేంద్రాలు ఏర్పాటు చేసుకొనవచ్చునని, దీనివల్ల విత్తనాలకు. వారుకు మంచి రక్షణ వుండడమే కాక, శిరిగేషను వనరులు కూడా కలిసిరాగలవని, ఈ సంగతి రైతులు ఆలోచించాలని కోరారు.

ఆర్థిక మంత్రిది అత్తగారి హోదా

తణుకు, మే 10 : "ఆర్థికమంత్రి అంటే అత్తగారిలాంటి హోదా. మిగిలిన మంత్రులందరూ కోడళ్లు. ఆ కోడలు మంత్రివచ్చి ఈ వంటెన కావాలని, ఈ కోడలు మంత్రివచ్చి మరొక ఆనకట్ట కావాలని అడుగుతూ వుంటారు. అత్తలాంటి ఆర్థికమంత్రికి ఇందులో ఒరిగిన దేమీలేదు. కోడళ్లను కోప్పడ్డం తప్ప. ఉన్నదబ్బుతో కార్యక్రమాలు నడుపుకోవాలని చెప్పడం మినహా, ఆర్థికమంత్రిగా వెనక అత్తహోదా వుండేది. నేడు ముఖ్యమంత్రి కూడా అయిన తర్వాత మామహోదా కూడా వచ్చింది" అని ముఖ్యమంత్రి శ్రీ కోను బ్రహ్మానందరెడ్డి తూర్పు నియోజకవర్గంలో వంటెకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నేడిచ్చట ఆంధ్రప్రదేశ్ 'ధాన్యోత్పత్తిదారుల' ద్వితీయ మహాసభలో ప్రసంగిస్తూ ఒకటి, రెండు, ప్రణాళికల కాలంలో ప్రతి ఎకరాకు హెచ్చుగా వరి పంటను పండించడంలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలు మాత్రమే ఎంతో అభివృద్ధిని సాధించినవని చెప్పారు.

ప్రణాళికల కాలంలో దేశం మొత్తంమీద వరివంటరాలు బడినిగురించి విమర్శనాత్మకంగా జరిగిన పర్యాలోచనవల్ల ఈ విషయం తెలియవచ్చిందనుకూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరివంట పరిశోధనలో జరిగిన కృషిని మంత్రి అభినందిస్తూ పెక్కుమంది శాస్త్రజ్ఞులు, విస్తరణ కార్యకర్తల పరిశోధనాంశాలను రైతులకు అందజేసినందువే వరివంటరాలుబడి ఇంత హెచ్చుగా జరిగిందని చెప్పవచ్చునన్నారు.

కేవలం వరివంటనుమాత్రమే ఏకవంటగా పండించడం వాంఛనీయంకాదన్న అభిప్రాయం చిరకాలంగావుందిఅంటూ గత మూడువాలుగు సంవత్సరాలుగా వరివంటతోపాటు పప్పుధాన్యాలు, వచ్చి ఆకుఎరువులనుకూడా పండించే అలవాటు ప్రారంభమైనదన్నారు. అయితే ఈ మధ్యనే పత్తి, నూనెత్తనాలలోని కొరతను భర్తీచేయడానికిగాను మాగాణిలో పత్తి, వేరుశనగకూడా పండిస్తున్నారని, అనుకున్న దానికంటె హెచ్చుగా ఈవంటలు పండించడం జయప్రదం కావడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందనికూడా ఆయన అన్నారు.

1958-59 లో మాగాణిలో పత్తిపండించడం అనేదిలేదు. కాని ఈనాడు కృష్ణాజిల్లాలో 2,500 ఎకరాలలో ఈ వంటను పండిస్తున్నారుు. దీనివల్ల రైతులకు లక్షన్నర రూపాయల రాబడి వస్తున్నదనికూడా మంత్రి చెప్పారు.

మాపొంలను పండించడాన్ని గురించిప్రస్తావిస్తూ ఇవి చాలాభాగం మెట్టలో పండిస్తారని, కాని ఈ మధ్యనుంచి డెల్టాలోను' తదితర ప్రాంతాలలోను కూడా వేరుశనగ పండించవచ్చునని తెలియవచ్చిందన్నారు. అందువల్లనే లక్షన్నర ఎకరాల (నాల్గవ ప్రణాళిక (కింద) మాగాణిలో వేరుశనగని పండింప జేయాలనే నిర్ణయం జరిగిందన్నారు.

ఒక్కొక్క గ్రామం, లేదా కొన్ని గ్రామాలు కలిసి నారుమడులు, నిత్తనాల కేంద్రాలు ఏర్పాటు చేసుకొనవచ్చునని, దీనివల్ల విత్తనాలకు. వారుకు మంచి రక్షణ వుండడమే కాక, శిరిగేషను వనరులు కూడా కలిసిరాగలవని, ఈ సంగతి రైతులు ఆలోచించాలని కోరారు.



నాసర్ విధానాలకు కృశ్చేవ్ పూర్తి మద్దతు

సామ్రాజ్యవాదాన్ని శీఘ్రాతిశీఘ్రంగా నిర్మూలించివేయాలని కైరోసభలో ఉద్బోధ

కైరో, మే 11 :

సమైక్య అరబ్ రిపబ్లిక్కులో సోషలిజం స్థాపించేందుకు అధ్యక్షుడు నాసర్ చేస్తున్న కృషికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు సమకూరగలవని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అభయహస్త మిచ్చారు.

నిన్నసాయంకాలం కైరోస్టేడియంలో లక్షమంది హాజరైన యువజన సమావేశంలో శ్రీ కృశ్చేవ్ ఉపన్యసించారు.

అధ్యక్షుడు నాసర్, 'మనదేశ పునర్నిర్మాణానికి వెన్నుదన్నుగా నిల్చిన మన మిత్రుడు,' అని శ్రీ కృశ్చేవ్‌ని పరిచయం చేసినప్పుడు జనం అంతా లేచి నిలబడి కోలాహలంగా హర్షధ్వానాలు చేశారు. 'ప్రధాని కృశ్చేవ్ ఈజిప్టుకూ, అరబ్బు జాతికి అనుంగు మిత్రుడు, శాంతిదూత' అని శ్రీ నాసర్ అన్నప్పుడు మళ్ళీ జనం జయజయధ్వానాలతో దిక్కులు మార్మోగేటట్లు చేశారు. శ్రీ కృశ్చేవ్ మహోత్సాహంతో రెండు చేతులూ వూపుతూ ప్రజలకు తమ కృతజ్ఞతాభావం వెల్లడించారు.

శ్రీ కృశ్చేవ్ తమ ఉపన్యాసంలో, సోషలిజం స్థాపనకై శ్రీ నాసర్ తీసుకొన్న వివిధ చర్యలను పేర్కొని, కాపిటలిజానికి పూర్తిగా ఉద్వాసనచెప్పి సోషలిస్టుమార్గం అవలంబించా రనేందుకు అవే నిదర్శనమన్నారు. స్వల్పకాలంలో అభివృద్ధిని సాధించేందుకు సోషలిజమే ఏకైకమార్గం. ఈ మార్గం అనుసరించేందుకు నిర్ణయించుకొన్న మీ కృషి సంపూర్ణంగా ఫలించాలని ఆశిస్తున్నాను' అని ఆయన అన్నారు.

సామ్రాజ్యవాదులనూ, వలసవాదులనూ తీవ్రంగా విమర్శిస్తూ ఆరబ్బు ప్రపంచంలోనూ, ఆఫ్రికాలోనూ విమోచనోద్యమానికి శ్రీ నాసర్ ఒక విశిష్ట మహనీయుకుడు అని ఆయన ప్రశంసించారు. ఈ విమోచనోద్యమంలో శ్రీ నాసర్ గొప్ప పాత్ర వహిస్తున్నారనీ, అల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా, తదితర అరబ్బు నాయకులుకూడా ఇదేవిధంగా చేస్తున్నారనికూడా ఆయన అన్నారు.

సామ్రాజ్యవాదాన్ని సాధ్యమైనంత శీఘ్రమే నిర్మూలించి వేయాలనీ, ఈ ధోరణిని దానికిక తావులేదు. మానవకోటి శాంతిపరమైన వుద్యానాలలో ఒక తరపు జీవనంకోసం ముందంజవేస్తున్న ఈ కాలంలో సామ్రాజ్యవాదం అనేది ఎక్కడా ఏ రూపానా లేకుండా నశించిపోవాలి. లక్షలాది ఆంగోలా ప్రజలు, మొజాంబిక్ మొదలైన ప్రాంతాలలో నివసించేవారు ఇంకా ఈ సామ్రాజ్యవాద ఔద్ధత్యం క్రింద నసిపోతూండటం న్యాయమా? స్వతంత్ర యెమెన్ రిపబ్లిక్కులోని పల్లెలపైనా, పట్నాలపైనా సామ్రాజ్యవాదుల విమానాలు బాంబులవర్షం కురిపించి జనవినాశనం చేస్తూంటే చూస్తూ వూరుకోవటమేనా? ఎప్పటికీ కాదు. ఈ యుద్ధకారణాలవల్లనే విమోచనోద్యమ జ్వాల ఆగిపోకపోగా నానాటికీ ప్రజ్వలిస్తున్నది. అది తప్పదు. ఈనాడు మనకళ్ళముందు ఒక మహా పోరాటం జరుగుతోంది. ప్రజానీకం స్వాతంత్ర్యంకోసం పోరాడుతుంటే శక్తివంతులైన శత్రువులు ఈ పోరాటాలను అణగద్రొక్కటానికి కలిసికట్టుగా ప్రయత్నిస్తున్నారు.

ప్రజలు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ప్రాణప్రదంగా వరిగణిస్తారు. కాబట్టి సామ్రాజ్యవాద వ్యతిరేకమైన కూటాన్ని బలపరచటం ఆ ప్రజల కర్తవ్యం. ఈ కూటమిలో సోషలిస్టుదేశాలు, జాతీయ స్వాతంత్ర్యోద్యమాలు, కాపిటలిస్టు దేశాలలోని ప్రగతిశక్తులూ చేరివున్నవని వారు గుర్తించాలి అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సమాలోచనలు

ఈ సమావేశానికి ముందే శ్రీ కృశ్చేవ్ నాసర్ కూడే రిపబ్లిక్ ప్రాసాదంలో రాజకీయ సమాలోచనలు ప్రారంభించారు. ఇవి మూడు గంటల పదిహేను నిమిషాలసేపు జరిగాయి.

ఉభయదేశాల మధ్యా స్నేహసంబంధాలు దృఢపడటానికి ఈ సమాలోచనలు తోడ్పడినవని, అనంతరం సోవియట్ ప్రతినిధివర్గానికి సన్నిహితులైన వాలాకరు అన్నారు

ఈ సమాలోచనలకు సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, రక్షణ ఉపమంత్రి మార్షల్ ఆండ్రీ గ్రెచ్‌కో, విదేశీ ఆర్థిక సంబంధాల మంత్రి వాసిలీ ఇచ్‌కోవ్ నిర్వహించారు. పోలాండ్ రాయబారి పోలాండ్ రాయబారి పాల్గొన్నారు

శ్రీ నాసర్‌కు లోడుగా ప్రధాని ఆలీ సబ్రీ, ఉప ప్రధానీ, సాయుధ దళాల అధిపతి అయిన అబ్దుల్ హకీమ్ అమీర్ విదేశీ వ్యవహారాలు మాసే ఉప ప్రధాని మహమ్మద్ సాబీ విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ హాజరైనారు.

ముసుగుమనుషులదాడి: ఒకని మృతి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 :

శనివారం రాత్రి షహాలి బండ ప్రాంతంలో 12 మంది ముసుగు వ్యక్తులు కత్తులు, యాసిడ్ సీసాలతో ఒక హోటల్లో ప్రవేశించి అక్కడ ఉన్నవారిపై దాడిచేయగా ఒకవ్యక్తి గాయాలతో అస్పత్రిలో మరణించాడు, మరొకవ్యక్తి గాయపడ్డారు.

బొకారో పరిశీలనకై రష్యన్ నిపుణుల బృందం రాకకు తేదీ

తెలియజేయవలసిందని కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖకు సోవియట్ దౌత్యకార్యాలయం లేఖ

న్యూఢిల్లీ, మే 11 :

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణ సందర్భంగా సోవియట్ నిపుణుల మొదటి బృందం భారత్‌కు వచ్చేందుకు తేదీ నిర్ణయించవలసిందిగా రష్యా రాయబారి కార్యాలయమువారు భారత ఉక్కు మంత్రిత్వ శాఖను కోరినట్లు తెలిసింది.

సోవియట్ నిపుణులు బొకారో ఉక్కుకర్మాగారం స్థలాన్ని సందర్శిస్తారు. ఈ ఉక్కుకర్మాగారం ప్రాజెక్టు తలూకు ప్రాథమిక నివేదికను తయారుచేసిన "దస్తూర్ అండ్ కంపెనీ"తో ప్రాజెక్టు రిపోర్టును గూర్చి చర్చిస్తారు.

ఆ తరువాత సోవియట్ నిపుణులు సమర్పించే నివేదికనుబట్టి, బొకారో ఉక్కుకర్మాగారం ప్రాజెక్టుకాను యిచ్చే ఋణమొత్తాన్ని రష్యాప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలుస్తున్నది.

బొకారో ఉక్కుకర్మాగారం స్థాపనకు కావలసివచ్చే విదేశీద్రవ్యాన్నంతటినీ 'రుబుల్ ఋణం' రూపేణా సమకూర్చేందుకు సోవియట్ అధికారులు హామీ యిచ్చినట్లు తెలిసింది.

ఇలాంటి ప్రాథమిక ఏర్పాట్లన్నీ కుదిరిన తరువాత మాత్రమే బొకారో ప్రాజెక్టుకు రష్యా సహాయాన్ని కుదుర్చుకున్న లాంఛన ప్రాయమైన ఒప్పందంలో సంతకాలుచేయడం జరుగుతుంది. అయితే ప్రస్తుతానికి, దేశంలో లభ్యమయ్యే సాంకేతికతను, సాధ్యమైనంతవరకు ఎక్కువ ఉపయోగించుకోవడం జరుగుతుందని సోవియట్ అధికారులు సూచించారు.

వివరంగ ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసేపని 'దస్తూర్ అండ్ కంపెనీ'కి అప్పగించబడుతుందని, ప్రాజెక్టు రిపోర్టును తయారుచేయడంలో కొంతమంది సోవియట్ నిపుణులు మాత్రమే పాల్గొంటారనీ విశ్వసించబడుతున్నది. —ఎ. పి. ఐ.]

భావేతో పాక్ పాదయాత్ర

వచ్చే చలికాలంలో సంభవం

నాగపూర్, మే 11 : వచ్చే చలికాలంలో ఆచార్య వినోబాభావే 'పాదయాత్ర'లో తాము చేరనున్నట్టు షేక్‌అబ్దుల్లా ఇటీవల వార్తా వెల్లిన్నప్పుడు సర్వోదయ కార్యకర్తలలో ఆన్నారని వినోబాజీ సహచరులు తెలియచేశారు.

ప్రార్థన సమావేశానంతరం షేక్ సెలవు తీసుకోవటానికి ఆచార్య వినోబావద్దకు వెళ్ళినప్పుడు ఒక స్త్రీ కార్యకర్త 'పాదయాత్ర'లో చేరవలసిందిగా ఆయనను కోరారు. షేక్ నవ్వుతూ "ఈ మండుటెండల్లో మాత్రం కాదు. వచ్చే శీతాకాలంలో మీతో వస్తాను" అని జవాబిచ్చారు.

ఈ సంభాషణ వింటున్న ఆచార్య భావే జోక్యం కల్పించుకుని "మంచి ఉద్దేశం. మీరు మా మధ్యన ఉంటే ఎంతో సంతోషిస్తాం" అన్నారు. షేక్ ముకుళితహస్తాలతో "దైవం అనుగ్రహిస్తే నేను మీతో వస్తాను" అని జవాబిచ్చారు. (ఎ. పి. ఐ)

నగరంలో ఉష్ణోగ్రత

మద్రాసు, మే 11 : నగరంలో నేడు ఉష్ణోగ్రత కొంచెము తగ్గినది. నిన్న ఉష్ణోగ్రత 108 డిగ్రీలు నమోదుకాగా నేడు సమోదయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 104.9 డిగ్రీలు.

విజయవాడలో 115 డిగ్రీలు

విజయవాడ, మే 11 : ఇక్కడ నేడు ఉష్ణోగ్రత 115 డిగ్రీ ఫారన్‌హీట్.

దేశంలోని 3 విమాన కర్మాగారాల విలీనం

త్వరలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు : కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య వివరణ

బెంగుళూరు, మే 11 : దేశంలోని మూడు విమాన కర్మాగారాలను-హిందూస్తాన్ ఏర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ (బెంగుళూరు), ఏర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ డిపో (కాన్పూరు), 'మిగ్ కాంప్లెక్స్'లను కలిపి త్వరలో "ఎరోనాటిక్స్ ఇండియా లిమిటెడ్"అన్న పేరుతో ఒకే కార్పొరేషన్ ఏర్పాటుచేయబడుతుందని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మొన్న ఇక్కడ ప్రకటించారు.

హిందుస్తాన్ విమాన కర్మాగారాన్ని సందర్శించిన సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన యింకా ఇలా అన్నారు:

"ఈ కొత్త కార్పొరేషన్‌కు ఏర్‌వైస్ మార్షల్ రంజన్‌దత్ మేనేజింగ్ డైరెక్టరుగా వుంటారు.

మూడు విమాన కర్మాగారాలమధ్య మరింత గా సమన్వయాన్ని సాధించేందుకు, విమానాల తయారీకిగల సౌకర్యాలను బాగా ఉపయోగించుకునేందుకు, విమాననిర్మాణ రంగములో పోటీకరమైన పోటీలేకుండా చూచేందుకుగాను ఈ నూతన కార్పొరేషన్ ఏర్పాటు చేయబడుతున్నది. విమానపరిశ్రమ భవిష్యదభివృద్ధికి మంచి ప్రణాళికను రూపొందించుకునేందుకు కూడ ఈ కార్పొరేషన్ దోహదం చేస్తుంది.

'మిగ్' విమానాల కర్మాగారం స్థాపన విషయంలో భారతప్రభుత్వము తెల్పుకోతగ్గ అభివృద్ధిని సాధించింది. ఈ 'మిగ్' కర్మాగారంలోనూ కోరాఫుట్‌ప్యాక్టరీ అవసరాల తీర్చేందుకుగాను వాలామంది యువకులకు యీ వరకే శిక్షణయివ్వడం జరిగింది. బాసిక్ ఫ్యాక్టరీకి సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి. హైదరాబాద్‌లో నెలకొల్పుతున్న ఫ్యాక్టరీకూడా ఒక రూపానికి వస్తున్నది. హైదరాబాద్ ఫ్యాక్టరీ అవసరాలను తీర్చే నిమిత్తం త్వరలో ఒక శిక్షణా సంస్థను ప్రారంభించగలము.

కార్పొరేషన్ ఏర్పాటు ఫలితంగా, రెండు లోగిల కర్మాగార విభాగం హిందూస్తాన్ ఏర్‌క్రాఫ్ట్ లిమిటెడ్‌నుండి వేరుచేయబడుతుంది. ఈ రెండు లోగిల కర్మాగార విభాగాన్ని కోలార్‌లో నెలకొల్పబడనున్న 'భారత్ ఆర్మ్‌మెంట్స్ లిమిటెడ్"తో కలుపడం జరుగుతుంది.

హెచ్. ఎస్-24 విమానాల ఉత్పత్తి రెండవ దశకు అవసరమయ్యే "మ్యాక్"-2 ఇంజన్ల విషయమై రష్యాతో సంప్రతింపులు జరుపుతున్నాము. హిందూస్తాన్ విమాన కర్మాగారంలో తయారు చేయబడే విమానాల కువయోగించే సామగ్రి 50 శాతానికి పెగా దేశంలోనే ఉత్పత్తి అవుతున్నది. ఈ ఏడాది ఆఖరుకు ఈ శాతాన్ని 60 కి సాధించవచ్చని భావించబడుతున్నది."

ఏర్ వైస్ మార్షల్ రంజన్ దత్ మాట్లాడుతూ, భారత ఇంజనీర్లే నమూనాను రూపొందించిన "బేసిక్ జెట్ ట్రైనరీ" విమానాన్ని హిందూస్తాన్ ఏర్ క్రాఫ్ట్ లిమిటెడ్ తయారు చేస్తున్నదన్నారు. ఈ ఏడాది ఆఖరుకు యీ విమానము తయారయి సిద్ధంగా వుంటుందన్నారు. ఒక ఫ్రెంచి సంస్థ సహకారముతో హిందూస్తాన్ ఏర్ క్రాఫ్ట్ లిమిటెడ్ త్వరలో "ఆలౌట్" అనే హెలికాప్టర్ విమానాలను, వాటికి వినియోగించే "ఆర్‌టాస్టీ" ఇంజన్లను తయారు చేస్తుందని కూడా ఆయన చెప్పారు.

"ఆంధ్రపత్రిక" విలేకరి యిలా వ్రాస్తున్నారు. "హిందూస్తాన్ విమాన కర్మాగారంలో ఉత్పత్తి 1964-65 లో రు 20 కోట్లకు పెరిగింది. 1963-64 లో రు 11 కోట్ల విలువ మేరకు ఉత్పత్తి జరిగినది. నిష్కరయకు పెట్టబడికి నిష్పత్తి 1:1." అని కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ రమ. రామయ్య హెచ్. ఎ. ఎల్. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ రంజన్‌దతు ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన కరువుభత్యము హెచ్చింపు "భారత ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్" సిబ్బందికి కూడా వర్తిస్తుందని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రకటించారు.

కాశ్మీర్ ప్రధాని ఇంటి ఆవరణలో బాంబు

జమ్మూ, మే 11: జమ్మూలో కాశ్మీర్ ప్రధాని జి. ఎం. సాదిక్ ఇంటి ఆవరణలో నిన్న రాత్రి ఎవరో 'టైం' బాంబుపేల్చారు.

కావలభటుడు పెద శబ్దం వినగానే ఈ విషయం అధికారులకు తెలియపరచాడు. ప్రేలుడు పదార్థాల నిపుణులతో సహా అధికారులు తక్షణం కాశ్మీర్ ప్రధాని ఇంటికి వచ్చారు. ఆవరణలో ప్లాస్టిక్ బాంబు ఒకటి కన్పించింది. దాన్ని ప్రేల్చేందుకు మందుకూరిన ఒక వతి కూడా ఆ బాంబుకు అమర్చబడి ఉంది. ఆ వతిని వేరుచేశారు. పోలీసులు ఈ వ్యవహారాన్ని దర్యాప్తుచేస్తున్నారు.

నెల్లూరు జిల్లాలో 1056 పంచాయతీలకు ఎన్నికలు

మే 29 నుంచి జూన్ 6 వరకు కార్యక్రమం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 11 : నెల్లూరు జిల్లాలోని 1056 పంచాయతీలకు మే 29 నుంచి జూన్ ఆరవతేదీవరకు ఎన్నికలు జరగనున్నవి. జిల్లాలో ఇదివరకు 28 సమితులు వుండేవి. ఇప్పుడు వాటిని 21 కి తగ్గించారు.

జిల్లాలో నాలుగు డివిజనులు 13 తాలూకాలతో వున్నాయి, డివిజనులవారీగా పంచాయతీల వివరాలు ఇవి : నెల్లూరు 253. గూడూరు 224. కావలి 222, కందుకూరు 357, పంచాయతీ ఎన్నికలకు నామినేషనులు మే 18, వాటివరిశీలన మే 19 : గ్రామాలలో ఎన్నికలవివరం జోరుగా జరుగుతూవుంది.

తాలూకాలవారీగా పంచాయతీల వివరాలు ఇవి : ఉదయగిరి 78. కోవూరు 79 కావలి 65 దర్శి 66. కందుకూరు 115. కనిగిరి 105. పొదిలి 72. గూడూరు 87. మార్కాపురు పేట 80. వెంకటగిరి 57. ఆత్మకూరు 87. రాపూరు 66. నెల్లూరు 100.

సమితుల ఏర్పాటులో గ్రామాల క్రోడీకరణ ఎలాజరిగిందీ తనకు తెలియదని ఇక్కడి అధికారవర్గాలు చెబుతున్నవి.

పంచాయతీ ఎన్నికంలో కాంగ్రెసును గెలిపించటానికిగాను జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు ఎన్. చంద్రశేఖరరెడ్డి, ఆనెం సంజీవరెడ్డి, ఆనెం వెంకటరెడ్డి గార్లు గట్టిగా కృషిచేస్తున్నారు.

నాగరాష్ట్రంలో శాంతి కృషికి మద్దతు

చాలిహా వెల్లడి

షిల్లాంగ్, మే 11 :—నాగరాష్ట్రంలో శాంతి స్థాపన ప్రయత్నాన్ని అక్కడ ప్రజలలో అన్ని వర్గాలవారు హర్షిస్తున్నారని, శాంతి స్థాపన బృందం తన కార్యం త్వరితగతిలో ఆశపడుతున్నదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. ఛాలిహా నిన్న ఇక్కడ వెల్లడి చేశారు.

బాన్మిస్టు చర్చనంమం ఏర్పాటుచేసిన శాంతిబృందంలో ఆయన ఒక సభ్యుడు. నాగరాష్ట్రంలో నారంలోజలు ఉన్నాక ఆయన శనివారంనాడు షిల్లాంగ్‌ను చేరుకున్నారు.

అజ్ఞాతవాసంలో ఉన్న నాగవిద్రోహులు రాష్ట్రంలో విద్రోహచర్యలను కట్టిపెట్టడానికి అంగీకరించేది, లేనిది ఒకవారంలోజల్లో సూచిస్తారని శ్రీ ఛాలిహా పత్రికావ్రతినిధులతో మాట్లాడుతూ తెలియచేశారు.

తమబృందంయొక్క కృషిలో గోచరించిన అభివృద్ధి తమకు సంతృప్తిని కల్గిస్తున్నదని, అటుతో సంఘర్షణను రేకెత్తించే అనేక అంశాలవల్ల నాగరాష్ట్రంలో శాంతిని తీసుకునివచ్చే వ్యవహారంలో కొంత ఆలస్యం జరుగుతుందని ఆయన చెప్పారు.

శిస్తు వ్యతిరేకోద్యమం కొంతకాలం విరమణ

అఖిలపక్ష కార్యాచరణ సమితి నిర్ణయం: జైళ్లలోని సత్యాగ్రహుల విడుదలకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 :

అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహోద్యమాన్ని కొంతకాలంపాటు నిలిపివేసేందుకు అఖిలపక్ష కార్యాచరణ సంఘసమావేశం నిర్ణయించినది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన నిన్న జరిగిన అఖిలపక్ష కార్యాచరణసంఘ సమావేశం, సత్యాగ్రహులైన ఖైదీలందరినీ వెంటనే విడుదలచేయవలసిందిగాను, వారిపై చేయబడిన, తీర్పుకాకయున్న ఫిర్యాదు (ప్రాసిక్యూషన్) లన్నిటినీ వెంటనే ఉపసంహరించుకోవలసిందిగనూ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

అదనపు భూమిశిస్తు వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో గత ఫిబ్రవరి 3 వ తేదీన ప్రారంభించిన సత్యాగ్రహోద్యమవిషయంలో సాధించిన అభివృద్ధిని అఖిలపక్ష కార్యాచరణసమితి సమావేశం సమీక్షించినది. సత్యాగ్రహోద్యమాన్ని విల్చివేయదలచిన కాలాన్ని ఉద్యమ వ్యవస్థను సంఘటితపరచుకునేందుకు, విస్తరించేందుకు ఉపయోగించుకునేందుకు సమావేశం నిర్ణయించినది.

అఖిలపక్ష కార్యాచరణసమితి క్రింది తీర్మానాను ఆమోదించింది:

(1) గత మార్చి 27, 28, 29 తేదీలలో కార్యాచరణసమితి సమావేశమైనప్పటి నుండి, గ్రామ, తాలూకాల స్థాయిలో సత్యాగ్రహోద్యమాన్ని నడిపిస్తున్న సహచరుల దృష్టి విషయాలతీ అన్నికలపై సహచరుల దృష్టి మళ్లింది. గనుక సత్యాగ్రహోద్యమాన్ని కొంతకాలంపాటు నిలిపివుంచి, అల్లా ఉద్యమం నిలిపివేయబడే కాలమును సత్యాగ్రహోద్యమ వ్యవస్థను సంఘటిత పరచుకొనడానికి, విస్తరించుకొనడానికి వినియోగించుకునేందుకు కార్యాచరణ సమితి తీర్మానిస్తున్నది.

(2) సత్యాగ్రహోద్యమాన్ని బలపరచిన అన్నివర్గాల ప్రజలకు ఈ సందర్భంగా అఖిలపక్ష కార్యాచరణ సమితి కృతజ్ఞతాభివందనలు తెల్పుకుంటున్నది. సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్న 1,60,000 మంది సత్యాగ్రహులకు, అరెస్టయిన 20 వేలమంది సత్యాగ్రహులకు, జైళ్ళలో వుంచబడిన 1500 మంది సత్యాగ్రహులకు ప్రశంసపూర్వకమైన మా కృతజ్ఞతాభివందనలను తెలియజేస్తూ, యీ విషయాన్ని 'రికార్డు' చేస్తున్నాము. పోలీసుల చేతుల్లో నిర్దయంగా గాయపడిన సత్యాగ్రహులపట్ల కూడా సమితి సానుభూతి కల్గివున్నది. ఈ సత్యాగ్రహోద్యమం ప్రభుత్వంయొక్క దమన చర్యలను ప్రతిఘటించే ధైర్యభావాన్ని ప్రజలలో రేకెత్తించింది. ఈ భావం ప్రజలలో నిలిచి దశాబ్దకాలంగా పర్యవసిస్తుందని ఈ సమితి విశ్వసిస్తున్నది. (3) అసహాయులైన గ్రామస్థులను భయభ్రాంతులకు చేసే దుష్టశక్తులు చాలా ప్రాంతాలలో చురుకులు, పశువులు, పొలాలలోని పరికరాలపైన జప్తులు అమలు జరుపడానికి ప్రభుత్వము పూనుకోవటాన్ని ఈ సమితి ఖండిస్తున్నది. ఇలాంటిజప్తులు అనవసరము. దమనీతిలో కూడుకున్నట్టివి. ఆకర్షించాయి. నూతన పంచాయతీ చట్టము క్రింద రాష్ట్రప్రభుత్వం ప

* వర్గప్రకటనలు *

టెండరు నోటీసు

మద్దిలేడు పంచాయితి

చిత్తూరు జిల్లా, కాళహస్తి తాలూకా, మద్దిలేడు పంచాయితి, యీ క్రింద తెలిపిన పనికి టెండర్లు తేది 15-5-64 సా॥ 2 గంటలవరకు యీ క్రింది సంతకము చేసిన వారు ఆంగీకరించెదరు. ఆ రోజు సా॥ 4 గంలకు టెండర్లు తెరువబడును.

పని వివరము : పంచాయితి ఆఫీసు బిల్డింగు కట్టుట — ఎస్టిమేటు మొత్తం: రు 2000. డిపాజిట్టు మొత్తము: రు. 100/-

(సం) యస్. జి. సుబ్బయ్యశెట్టి, ప్రెసిడెంటు.

ప్రకటన

గోపవరం పంచాయితీ

పశ్చిమగోదావరిజిల్లా, కొవ్వూరుతాలూకా, గోపవరం పంచాయితీ పరిధిలోని పాత గోపవరంద్గర చెర్వు మరమ్మత్తు, 2. పాత గోపవరం కలుపు (గ్రావెల్ రోడ్డు, 3. బల్లకట్టు అనతల చింతల చెరువుకు మట్టిరోడ్డు పనులు మూడున్నర రు. 13,000/-లు గల ఎస్టిమేట్లు గలవు. సదరు పనులు చేయించుటకు 15-5-64 తేది ఉ॥ 10 గంటలనుంచి సా॥ 4 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. టెండరు డిపాజిట్టు రు. 650/- కట్టవలయును. ఆ సాయంత్రమే 4 గంటలకు టెండర్లు తెరువబడి ఖాయపర్చబడును. మిగత వివరములు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

గోపవరం 8-5-64. } బలిజేపల్లి సుబ్బారావు, ప్రెసిడెంటు.

కావలెను

"గ్యాస్ వెల్డింగ్, ఎలెక్ట్రికల్ వెల్డింగు, ఎలెక్ట్రికల్ పని, శీతువని టర్నింగు పనులలో అనుభవము గలిగిన మెకానిక్ ఒకరు కావలెను. పూర్తి వివరములతో బాక్సు నెం. 1292, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1నకు వ్రాయవలెను."

సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు

విజామాబాద్‌లో సెంట్రల్ వేర్‌హౌస్ (4500 టన్నుల కపాసిటీ) నిర్మాణమునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నాగపూర్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. నాగపూర్ వారిచే హైదరాబాదులో తేది 20-5-64 మధ్య 3 గం॥లవరకు మరల టెండర్లు అందుకోబడును. ఎస్టిమేటుసొమ్ము రు 2,72,600. ధరావతు సొమ్ము రు 6,815. టెండరు ఫారం ఖరీదు రు 15 (తిరుగురాదు) చెల్లించి 18-5-64 తేది వరకు పొందవచ్చును. ఇతర వివరములకు 26-10-63 తేది ఇండియన్ టైమ్స్ జర్నల్ చూడగోరడమైనది. DA-X1(182)/64

వర్గ ప్రకటనలు

లైను ఒకటికి ఛార్జీ ... రు. 1-25
కనీసపు ఛార్జీ ... రు. 5-00

వివరములకు :
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

మీ సేవయందు...

ఖాతాదారు : మీరు
ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
యొక్క
పూర్తిగా స్త్రీలచే నడుపబడు
బ్రాంచీని
హిమయత్ నగర్ లో
(హైదరాబాదు సిటీ)
తెరుస్తారని తెలిసికొని సంతసిస్తున్నాను.
మీరు ఏ యే రకాల సర్వీసులు చేస్తారో తెలిసికొన గోరుతున్నాను.

మేనేజర్ : ధన్యవాదాలు. మాట్యాంకు సమకూర్చే వివిధమైన సర్వీసులలో కొన్ని :
సేవింగ్స్ బ్యాంక్ — కరెంట్ అకౌంట్స్ — ఫిక్సెడ్ డిపాజిట్లు — క్యాష్ సర్టిఫికేట్లు — వ్యక్తి బుణాలు వగైరా.
అపైన, ఈ బ్రాంచి ఖాతాదార్లకు అనుకూలంగా ఉండేట్లు ప్రొద్దున, సాయంత్రం పని చేస్తుంది.
దయచేసి మావద్ద ఒక ఎకౌంటు ఆరంభించండి — మీ డబ్బు వ్యవహారాలను వివేకంగా నిర్వహించడంలో ఇది ప్రథమ చర్య.

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
(రిజిస్టర్డ్ ఆఫీసు: 11/526, కస్టమ్స్ మెయిన్ రోడ్, మచిలీపట్నం)
సెంట్రల్ ఆఫీసు : హైదరాబాద్ (ఎ. పి.)
కె. ఎస్. దత్ చైర్మన్ — టి. ఆర్. భగవత్ జనరల్ మేనేజర్
THE ANDHRA BANK LTD. MACHILIPATNAM

ఆగ్నేయ రైల్వే
ప్రకటన
నష్టపరిహారముల క్లెయిములు
(తేదీ 8-3-64 న బాద్‌పూరు వద్ద జరిగిన రైల్వే ప్రమాదము)

38 డౌన్ (మద్రాసు — హావురా ఎక్స్‌ప్రెస్) మరియు 513 అప్ (గూడ్సు బండి) గుద్దుకొనుటవలన దాళాలైన నష్టపరిహారముల క్లెయిములనుగూర్చి విచారించుటకున్ను, ప్రాణ, ఆస్తి లేక గాయముల నష్టపరిహారములు నిర్ణయించుటకున్ను, 1890 ఇండియన్ రైల్వేస్ చట్టమునందలి సెక్షన్ 82-B ని అనుసరించి కేంద్రప్రభుత్వమే శ్రీ చింతామణి మహాపాత్ర, జిల్లా మరియు సెషన్సుజడ్జి, దెన్‌కనల్—కటక్ జడ్జిషిప్, కటక్‌వారు అడ్‌హాక్ క్లెయిమ్సు కమిషనరుగా నియమింపబడియున్నారు.

కోరబడే నష్టపరిహారపు క్లెయిము లన్నియు యీ క్రింద తెలిపిన అడ్రస్సునకు పంపగోరడమైనది :

ది అడ్‌హాక్ క్లెయిమ్స్ కమిషనరు,
బాద్‌పూర్ ప్రమాదము,
ఓల్డ్ డెన్‌సు ఆఫీసు,
ఆగ్నేయ రైల్వే, రైల్వేస్టేషన్ సమీపము, కటక్.

ప్రతి దరఖాస్తు రిజిస్టరు పోస్టులో అడ్-హాక్ క్లెయిమ్స్ కమిషనరు వారికి లేక వారిచే యీ విషయమున నియమింపబడిన ఉద్యోగికాని దాఖలుచేయవలయును. ప్రతిదరఖాస్తును డూప్లికేటులో పంపుచూ దరఖాస్తుదారునిచే సంతకముచేయబడవలయును. నష్టపరిహారమునకు దరఖాస్తు చేయదలచినవారు—

(i) గాయములు తగిలిన వ్యక్తి లేక నష్టము పొందిన వ్యక్తి ;
(ii) అట్టి వ్యక్తి మైనరయిన, గార్డియన్ ;
(iii) ప్రమాదము వలన మరణము సంభవించి యున్నచో, మరణించిన వారిపై ఆధారపడినవారు.

ప్రతి దరఖాస్తులోను లూ క్రింది వివరములు వుండవలెను :

(ఎ) ఏ వ్యక్తికై నష్టపరిహారము క్లెయిము చేయబడినదో, ఆ వ్యక్తి ప్రమాదము జరిగిన రైలునందు ప్రయాణీకుడా ?
(బి) ఆ వ్యక్తి పొందిన గాయముల స్వభావము (మరణించినచో మరణించిన తేది)
(సి) గాయము తగిలిన/మరణించిన వ్యక్తి వయస్సు
(డి) గాయములుతగిలిన/మరణించిన వ్యక్తికి ప్రమాదమునాటికి వచ్చేవెలవరి ఆదాయం
(ఇ) పశువులు లేక సామగ్రి నష్టవివరములు/అవగా ప్రమాదమువలన దొరకకపోవుట, పాడైపోవుట, విలువ తగ్గుట.
(ఎఫ్) నష్టపరిహారము కోరిన మొత్తము.

ప్రతి క్లెయిము దరఖాస్తులోను, దరఖాస్తుదారు, తన దరఖాస్తును, తనయొక్క పూర్తియెఱుకలోను, నమ్మిన విషయములలో పంపుచున్నానని ఒక సర్టిఫికేటు వ్రాసి పంపాలి.

ప్రమాదము జరిగిన తేదీనుండి 3 వెలలోగా నష్టపరిహారముల దరఖాస్తులు పొందగలుగునందులకు అనుకూలమైన కారణము చూపబడి యుండి యమోదం అట్టి దరఖాస్తును ఒక సంవత్సరములోగా ఎప్పుడైనను క్లెయిమ్స్ కమిషనరుచే పరిశీలింపబడును.

31-3-64 తేది వార్తాపత్రికలలో వెలువడిన ప్రకటన ననుసరించి నష్టపరిహారమునకై న దరఖాస్తులను అడ్-హాక్ క్లెయిమ్స్ కమిషనర్, C/o ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, నెం. 3, కోయిల్‌ఘాట్ వీధి, కలకత్తా-1 వారిపేర దాఖలుచేసిన దరఖాస్తుదారులు యిందుమూలముగా తెలియజేయునదేమనగా, వారు తిరిగి ఎట్టి క్రొత్త దరఖాస్తులు పంపనవసరములేదు. ఇంతకు ముందుగా అందుకొనబడిన దరఖాస్తులను అడ్‌హాక్ క్లెయిమ్సు ఆఫీసు పరు వారి కటక్ ఆఫీసునకు బదిలీ చేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
ఆగ్నేయ రైల్వే, కలకత్తా.

వ్యాపారరంగంలో అస్తవ్యస్త పరిస్థితి

రాష్ట్రవైశ్య మహాసభలో హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 : వ్యాపార రంగములో కీలకస్థానములు కోల్పోయి చిల్లర మల్లర వర్తకముపై నే మన వైశ్యులు ఆధారపడి జీవించుచున్నారు. అందులోనూ నేటి ప్రభుత్వ పరిపాలనలోని అస్తవ్యస్త విధానాల వలన యీ కొంచెము వ్యాపారముగూడా సహకారరంగములు ప్రతిబంధకపై బలాత్కారముగా జరువబడు ప్రమాదము సూచింపుచున్నది. ఇట్టి తరుణమున మనమందరము రానున్న నూతన విధానాలను గుర్తించి అందుకు అనుగుణమైన పద్ధతులలో వర్తకాభివృద్ధికి కృషిచేయుట కనీస కర్తవ్యము" అని శ్రీ, కాకరపర్తి భావనారాయణశ్రేష్ఠి విన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ అర వైశ్య మహాసభ రజతోత్సవ సభలను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

శ్రీ నర్సం సత్యనారాయణగుప్త సభలకు అధ్యక్షతవహించారు.

శ్రీ భువనరాయణ శాసనసభలలోను, పురపాలక సంఘాలలోను, జిల్లాపరిషత్తులలోను వైశ్యులు చాలా తక్కువగా వున్నారనీ తమకు ప్రాతినిధ్యములేక నష్టజరుగుచున్నదనీ తగిన స్థానాలు ఆక్రమించుకోడానికి ఉద్బోధించారు. తెలంగాణాలో 235 శాఖలు ఉ॥ సంఘమునకు ఏర్పడటము ముదావహమనీ, వైశ్య సభ లన్నిటిలో ఏకీభావము అవసరమనీ చెప్పారు. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వలె ఆర్యవైశ్య సభకూడా శాశ్వత నిధులనేర్పరచి, ఉత్తమ సేవకులకు గౌరవవేతనములు యిచ్చి పోషించుచూ దేశమంతటా మారు మూలల గ్రామాలలో గూడా సంఘోన్నతికై ప్రబోధముచేయుచూ వైశ్యులకు అన్నిరంగములలో ఉచితస్థానమును కల్పించుట అవసరమైనదన్నారు. విద్యాభివృద్ధి, సంఘ పురోభివృద్ధి మొదలైన వనుచికై వైశ్యులెల్లరు పూర్వము వలె తాముచేయు వ్యాపారములలో రుసుములు వంటివి. స్థాపించిన సంఘ కృషి భారముగా కనిపించదన్నారు. వైశ్యసంఘోన్నతికై జరిగినకృషిని ప్రశంసిస్తూ, అందుకు పాటుపడిన మహనీయు లందరికి శ్రీ గుప్త ధన్యవాదాలు తెల్పారు. శ్రీ పోట్టి శ్రీరాములు, గాంధీమహాత్ములను ఆదర్శముగా పెట్టుకొని వైశ్యులు దేశసేవచేయాలనీ, హైదరాబాద్‌లో వైశ్య నవతిగృహాన్ని వెంకట్రాలనీ కోరారు.

శ్రీ ఎస్. సత్యనారాయణగుప్త తమ అధ్యక్ష ప్రసంగములో, మహాత్మాగాంధీ నాయకత్వములో దేశస్వాతంత్ర్య ఉద్యమంలో వైశ్యులు దేశసేవచేసినట్లే యీ అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాలు యివ్వాలని విన్నవించారు. వైశ్య సంఘము వేదు ఎదుర్కొంటున్న యిబ్బందులను వివరించి, భారీగా పన్నులు వేసే ప్రభుత్వము దానికి తగినట్లుగా ప్రజలకు సౌకర్యాలు కల్గించాలన్నారు. అతి భారమైన పన్నుల విషయంలో కొన్ని సౌకర్యాలు కల్గించాలని కోరారు.

శ్రీ జాలూరి విశేషలింగంగుప్త ప్రతినిధుల నాహ్వానిస్తూ బంగారంకంటే లోఉత్తర్వులవలన వైశ్యుల వ్యాపారము దెబ్బతిన్నదనీ, ఆహార ధాన్యాల వ్యాపారానికి, వస్త్రాల వ్యాపారానికి దెబ్బతగిలేట్లున్నదనీ అన్నారు. సామ్యవాద వ్యవస్థకు అంకితమైన ప్రభుత్వము సహకార రంగాన్ని విస్తరించి వ్యవహరించ నున్నదనీ, ప్రైవేటు వ్యక్తులకు నష్టము రాకుండా చూడాలనిగూడా విన్నవించారు.

శ్రీ గోలి రామేశ్వరయ్య ఉత్సవ నివేదికను సమర్పించారు.

శ్రీ కె. ఆదికేశవులు నాయుడు మృతి

తిరుపతి, మే 11 : శాసన మండలి సభ్యుడు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడు శ్రీ కట్ల ఆదికేశవులు నాయుడుగారు నిన్న సాయంకాలం గుండెపోటు వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన భౌతికదేహాన్ని వారి స్వగ్రామమైన ముంగిలివల్లి తీసుకువెళ్లారు. నేటిఉదయం అంత్యక్రియలు జరిగాయి. (స్వ. వి.)

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

ప్రఖ్యాత
బెంట్‌వుడ్ కుర్చీలు

తేలికైనవి
మన్నికైనవి
దగుళపు రిపేర్లుండవు
ఎప్పుడు
శుభ్రంగాఉండే
పాలిష్డ్ సర్ఫేస్
ఇండియాలో మొదటతయారు

ఫర్నిచర్ ఆర్డర్స్
పారాడైస్ సినిమాపైన, రేడియంషిట్స్ రోడ్, మహీమ్, బొంబాయి - 16.

గోఖలే 98 వ జన్మదినోత్సవం

మద్రాసు, మే 10 : ఇక్కడ 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' (రయపేట) వారు గత సాయంత్రం స్వర్గీయ గోపాలకృష్ణ గోఖలే 98 వ జన్మదినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. సంతానం మాట్లాడుతూ, పార్లమెంటేరియన్ల ప్రయోజనార్థం గోఖలే ఉపన్యాసాలను సేకరించి ప్రచురించాలన్నారు. గోఖలే జీవిత విశేషాలను వివరించే చిన్నపుస్తకము "గోఖలేనా"ను ఆవిష్కరించారు. వాస్తవిక విషయాలను, వాదాలను పూర్తిగా తెలుసుకుని వేంతవరకు ప్రజా సమస్యలపై గోఖలే మాట్లాడేవారు కాదంటూ నేటి రాజకీయవాదులకు ఆయన ఆదర్శప్రాయం కావాలని శ్రీ సంతానం అన్నారు.

మేయర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి మాట్లాడుతూ, గోఖలే గొప్ప దేశభక్తుడు, పండితుడూ అన్నారు.

ప్రొ॥ కె. ఎ. నీలకంఠశాస్త్రి మాట్లాడుతూ శ్రీ గోఖలే గొప్ప అధ్యాపకుడనీ, ప్రముఖ 'సర్వెంట్స్' అనీ, విక్టోరియన్ లిబరలిజానికి ఉదహరణప్రాయుడనీ, పేదల, స్త్రీల సముద్ధరణకు పాటుపడిన వ్యక్తి అనీ అన్నారు.

స్వర్గశ్రీ పి. కోదండరావు, కె. వి. రాజ గోపాలస్‌గార్లు గోఖలేకు జోహారు అర్పిస్తూ ప్రసంగించారు. దక్షిణాదిరాష్ట్రాలకు ప్రాంతీయ సంఘముతో అఖిలభారతస్థాయిని గోఖలే శత జయంత్యుత్సవ సంఘమును ఏర్పాటుచేయాలని సూచించారు.

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాభివృద్ధికి గోఖలే చేసినసేవను వ్యక్తులందరూ సంస్మరించారు.

సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ మద్రాసు బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. వెంకట్రామన్ సభ ప్రారంభములో సదస్సులకు స్వాగతం చెప్పారు; సభాంతమున వందన సమర్పణచేశారు.

మద్రాస్‌లో పళ్ల పరిశ్రమావకాశాలు

మద్రాస్, మే 10: మద్రాస్‌రాష్ట్రంలో పళ్ల పరిశ్రమను ప్రోత్సహించనున్నారు. రాష్ట్రంలో పళ్ల పరిశ్రమాభివృద్ధికి మంచి అవకాశాలువున్నట్లు పరిశ్రమలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. మద్రాస్‌రాష్ట్రంలో అరటి మామిడి, నారింజపళ్లు బాగా పండుతాయి. స్థానిక వాడకయిపోగా మిగిలిన వానిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

కడలీఫలాలను రష్యా, పశ్చిమఆసియాలకు ఎగుమతి చేసేవిషయం ఆలోచనలో వున్నది. ఎగుమతులను ప్రోత్సహించడానికి ఇటీవల 'పళ్ల అభివృద్ధి కార్పరేషన్' నొకదానిని ఇక్కడ ఏర్పాటుచేశారు, ముడిపళ్ల ఎగుమతి కన్న డబ్బాలలో ఎగుమతి లాభదాయకమని ఆ ప్రతినిధి అన్నారు. ముడిపళ్లను విదేశాలకు ఎగుమతిచేయుటలో చాలా చిక్కులు వున్నాయన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7 ; మ॥ 1-50 ; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, మే 13

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లు

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని: 6-55 నూక్తి ముక్తావళి 7-15 సంకీర్తనం 7-30 ఎస్. వెంకటరావు: వీణ 7-45 వి. ఎ. మఫారే: సితార్ 8-15 లలిత సంగీతం బృందగానం 8-30 వి. ఆర్ ధనం 9-00 వాతావరణ సూచన.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం 1-30 వి, ఎ. మఫారే సితార్ 1-40 హిం. వా. 2-00 బి ఎల 2-10 ఉ. వా. 2-20 బి ఎల.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రమాణాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 హిందీ ప్రసంగం 7-30 బి ఎల 8-00 నాటక 8-30 ఢిల్లీనుంచి రిలే 8-45 వి. ఎ. మఫారే. సితార్ 8-55 ఆం. ప్రసంగం. 9-15 ఉ. వా. 9-30 ఆం. ప్రసంగం 9-45 సంగీత రూపకం (ఉర్దూ) 10-15 వి. ఎ. మఫారే సితార్ 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

89.42 మీటర్లు

ఉ॥ 6-30 ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి

8-00 ఎ వలె.

42.02 మీటర్లు

మ॥ 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన.

60.12 మీటర్లు

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 నాదస్వగోష్ఠి 8-00 ఎ వలె 8-45 వయోలిన్‌యుగళం 8-55 ఎ వలె 9-15 ఆంగ్లప్రసంగం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 9-45 వి. ఆర్. ధనం 10-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ: 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని 6-55 నూక్తిముకా వలి 7-15 ప్రసార విశేషాలు 7-20 చతురంగం 7-30 టి. సి. పాన్. కృష్ణమూర్తి వార్తలు : వయోలిన్ 8-15 లలితసంగీతం 8-30 హైదరాబాద్ వలె.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం 1-30 గానముద్ర 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పుస్తక సమీక్ష 7-40 విరామసంగీతం 7-45 ఫిల్మ్ సంగీతం 8-00 నాటక 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 వాద్యబృందం 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 మణిమాల 9-30 ఢిల్లీనుంచి రిలే 9-40 లలిత సంగీతం 10-00 టి.సి.పాన్. కృష్ణమూర్తి వార్తలు 10-15 వి. ఎ. మఫారే 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సంగీతగానం 6-50 నేటి కార్యక్రమ వివరణ 6-55 ఆరుల్‌వాక్కు 7-00 తుంగ్‌స్వాదర్‌గల్ 7-15 ల. వా. 7-30 వేదుమూరి కృష్ణమూర్తి 8-00 మధురగీతం.

మ॥ 1-00 పెణ్ణులకు 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా.

సా॥ 5-30 ఎస్. మురుగేశన్ : వయోలిన్ 6-05 ప్రాంతీయ సెయిదగల్ 6-15 శెయిది కురిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 శెయిది అరంగం 7-45 నాటిక (తిరుచ్చినుండి రిలే) 8-00 రాజలక్ష్మి నారాయణన్ 8-30 (ఢిల్లీనుంచి రిలే) 8-45 వాద్య సంగీతం 9-00 రాజలక్ష్మి నారాయణన్ 9-30 తమిళదేశపు జానపదగీతాలు 9-45 వేదారణ్యం వేదమూర్తి : వాదస్వరం 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 వాద్య గోష్ఠి 7-30 ఎ వలె.

(211.3, 41.90 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి. 1-00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 చిత్రగానం 7-30 కె. ఎస్. వెంకటరామన్ 7-45 రచయిత పేర్పు (ప్రసంగము) 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 మృత్యుముఖం నాటిక 8-30 కె. ఎస్. వెంకటరామన్ 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-30 ఢిల్లీనుంచి రిలే 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి జనగణమన.

లఘు పరిశ్రమల అభివృద్ధి

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య విజ్ఞప్తి

కాకినాడ, మే 10: రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య గారు నిన్నను ఇక్కడ జిల్లా పరిషత్తువారు లఘు పరిశ్రమలపై ఏర్పాటుచేసిన విద్య గోష్ఠిని ప్రారంభిస్తూ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కృషిలో పరిధిగా పాల్గొనాలని నర్తక వాణిజ్యవర్గాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏదో ఒక లఘు పరిశ్రమకు కేంద్రంగా వుండాలని, అప్పుడు నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని కూడా మంత్రి అన్నారు.

విశాఖ రక్షాశాల పి. యు. సి ఫిజిక్సు పరీక్షలు

విశాఖపట్నం, మే 10 ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు వారు వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ అధ్యక్షతన సమావేశమై నుదీర్ఘంగా చర్చలు జరిపిన పిమ్మట విశాఖపట్నంలోని ఎ. వి. ఎస్. కాలేజీ పి. యు. సి ఫిజిక్సు విద్యార్థులకు ఈనెల 28 న విశ్వ విద్యాలయ ఆవరణలో పరీక్షలు జరపాలని నిర్ణయించారు. ఇలా పరీక్షలు జరపడాన్ని గురించి విద్యార్థులకు విడివిడిగా తెలియజేయాలని తీర్మానించారు. ఈరోజు పరీక్షకు హాజరుకానివారు రేపు పరీక్షలో తప్పిపోయినట్టుగా పరిగణించాలని, ఎప్రిల్ 21 న హాజరైన ఇద్దరు విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుఅయినా, కాకపోయినా ఇబ్బందిలేదని కూడా సిండికేటు నిర్ణయించింది. (స్వ. వి.)

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మే 11: వేడు అమావాస్య అయినందున మార్కెట్టుకు సెలవు.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మే 11 :

వెండి కిలోగ్రాం రు. 264.00
వెండి చిల్లరధర (10 గ్రాములు) రు. 2.67

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా (100 కిలోగ్రాములు రెడి) రు. 203 టు 204

వేరుశెనగ పిండి

72 కిలో(గ్రాముల బస్తా) రు. 31.75

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు రు. 148.00

వేరుశెనగకాయలు

మేలురకం వంట 30 కిలోగ్రాం

బోల్డు
సుపీరియర్
కోడైపట్నాలి రు. 81.00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్. రు. 46.75
ఆరోవ్ రు. 46.00
రాజా రు. 46.00

క్రీడారంగం

కుస్తీ టెస్ట్:

న్యూజిలెండుపై భారత్‌కు అంతిమ విజయం

మద్రాసు, మే 11: భారత్ న్యూజిలెండ్ మూడవ కుస్తీ టెస్టుమ్యాచ్‌లో నిన్న మిగిలిన పది 'వికెట్' లు జరుగగా భారత్ ఆరింటిని గెలుచుకొన్నది. మొత్తం టెస్టును 11.4 'వికెట్'లతో గెలుచుకొన్నది.

మొన్న (మొదటరోజు) ఎనిమిది వికెట్లు జరుగగా భారత్ ఐదింటిని, న్యూజిలెండ్ రెండింటిని గెలుచుకొన్నవి. ఒకటి "డ్రా" అయినది.

నిన్న (రెండవరోజు) పది వికెట్లుజరుగగా ఆరింటిని భారత్, రెండింటిని న్యూజిలెండ్ గెలుచుకొన్నవి. రెండు "డ్రా" అయినవి.

మూడు టెస్ట్‌మ్యాచ్‌లలోను భారత్ గెలుచుకొనడం గమనార్హం.

ఆదివారం పోస్‌లకు డాక్టర్ పి. వి. రెడియన్ అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ ఆర్. ఎస్. మహదేవ్ (నిజిలెస్ట్ డెక్టర్) అహూతులకు ప్రేక్షకులకు స్వాగతం చెప్పారు.

ఫలితములు దిగువ తెల్పబడినవి, (మొదట పేర్కొనబడిన వారు గెలుపొందినట్లు:

ఫ్లయింయిట్ తరగతి: గంగాదాస్‌గాపేరిరన్ అస్కెల్లా (పాయింట్సుబట్టి)

బాంటమ్: హెచ్. ఎస్. సైనీ: గారీ బగ్గుడా (చిత్తు) 58.5 సెకండులు.

సెంటర్ వెయిట్: విల్‌స్కాట్: రాసిల్ (చిత్తు) తొమ్మిదినిమిషాల 58 సెకండులు.

మాల్యా: బెర్నిరిఖార్డ్సన్ (పాయింట్సు)

రెట్‌వెయిట్ : చంద్రభాన్ : టాపీ గ్రీగ్ (పాయింట్సు).

ముక్తియార్‌సింగ్ : డేస్ కర్రీ (చిత్తు)—ఏడు నిమిషాల 5.5 సెకండులు.

వెల్టర్ వయిట్ : కె. కె. రాయ్—మెల్వీ జాన్సన్‌తో "డ్రా" అయినారు,

సూపర్‌సింగ్ : డన్ క్రిస్టివి(పాయింట్సు)

జాన్ దంబుల్ : రాజ్‌పుట్ (చిత్తు)

మధుసింగ్—జాన్ వాల్‌తో డ్రా అయినారు.

క్రీడా విలేఖరి కేశవరావు సంస్మృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 9 : నిన్నసాయంకాలం జరిగిన ప్రెస్ రిపోర్టర్స్ గిల్డ్ ఆధ్వర్యాన సమావేశంలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" క్రీడా విలేఖరి శ్రీ దాసు హెచ్. కేశవరావు ఆకస్మిక మృతికి తీరని విచారం తెలుపుతూ తీర్మానించారు. గిల్డ్ అధ్యక్షులలో ఒకరైన శ్రీ పి. ఎస్ నాయుడు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బాలల సంక్షేమ మండలి

అధ్యక్షుడుగా రాధా రమణ్ ఎన్నిక

న్యూఢిల్లీ, మే 9 : బాలల సంక్షేమం తాలూకు భారత మండలి అధ్యక్ష పదవికి శ్రీమతి ఇందిరాగాంధి స్థానే శ్రీ రాధారమణ్ నేడు ఎన్నిక అయినారు.

ఇతర కార్యనిర్వాహకులు : కుమారి పుష్పా మెహతా, శ్రీమతి తారాలీబెగ్, (ఉపాధ్యక్షులు) శ్రీమతి శ్యామ్‌కుమారీఖాన్ (గౌరవ ప్రధాన కార్యదర్శిని), శ్రీమతి ఇందిరాగాంధి (పోషకులు)

డంకన్ శాండ్స్ ఏడెన్ యాత్ర

యెమెన్ సరిహద్దున పోరాటంపరిస్థితి పరిశీలన

లండన్, మే 11 : దక్షిణ అరేబియా ఫెడరేషన్-యెమెన్ సరిహద్దున పోరాటం పరిస్థితి పరిశీలనార్థం బ్రిటన్ కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ శాండ్స్ రాత్రి ఏడెన్‌కు బయలుదేరారు.

శాండ్స్ అక్కడ సైనిక రాజకీయ పరిస్థితిని బాగా పరిశీలించి గురువారంనాడు తిరిగివచ్చి మంత్రివర్గానికి తెలియపరుస్తారని అధికార వర్గాలవారు అన్నారు.

రాయ్‌ల్ తెగవారి తిరుగుబాటు నణిచివేయడానికి రాయల్ విమానాలు వెయ్యిపౌన్డ్ బాంబులను వాడటంగురించి కామన్స్‌లో ఈ వారం ప్రశ్నవరలవర రాగలదని అనుకొంటున్నారు.

దక్షిణ కొరియాకు కొత్త మంత్రివర్గం

సియోల్, మే 9: దక్షిణకొరియా ప్రధాన మంత్రి తన మంత్రివర్గంతోనే నిష్క్రమించారు.

70 ఏళ్ల వయస్సున్న ప్రధాని డామిన్ వాయ్ రాజ

నాల్గవ ప్రణాళికకు చేసే ఖర్చు పెద్దమొత్తంగా ఉండకతప్పదు

ప్రణాళికా సంఘం స్థూల నిర్ణయం: గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 10:

నాలుగవ పంచవర్ష ప్రణాళిక పరిమాణం బాగా పెద్దదిగా ఉండకతప్పదనీ, అది వ్యవసాయానికి, గ్రామీణరంగానికి ఇతోధికమైన ప్రాధాన్యం ఇవ్వాలనీ నేడు ఇక్కడ ప్రధాని నెహ్రూ అధ్యక్షతను జరిగిన ప్రణాళికా సంఘం సమగ్ర సమావేశం స్థూలంగా అంగీకరించినట్లు తెలియవచ్చింది.

నాలుగవ ప్రణాళిక తయారీకి సంబంధించిన విధానసమస్యలపై దాదాపు రెండుగంటల పాటు ఈ సంఘం చర్చలుజరిపి, ప్రణాళిక స్వరూపనిర్ణయ విభాగంచేసిన నిర్ణయాలను పాంకేతిక, ఆర్థిక సమస్యాయోగ దృష్ట్యా పరిశీలించవలసిందిగా ప్రణాళిక తాలూకు వివిధవిభాగాలకబృందాలను కోరాలని నిశ్చయించింది.

పాలుపరి 7% ఆర్థికాభివృద్ధి రేటును సాధించగలిగేందుకుగాను, నాలుగవ ప్రణాళిక కోసం సుమారు రు 20 వేలకోట్లు ఖర్చు చేయాలని ప్రణాళిక స్వరూపనిర్ణయ విభాగం సూచించినట్లు తెలిసింది.

పరిశీలకబృందాలు, ఈ విభాగం తయారు చేసినపత్రాన్ని నాలుగవప్రణాళిక తాత్కాలిక ముసాయిదాగా భావించి, ఇది సిఫార్సుచేసిన కార్యక్రమాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నవో లేవో చూస్తాయి.

ఈ బృందాలు నాలుగైదువారాలలో సమర్పించనున్న తమ తుదినివేదికలో వివిధకార్యక్రమాలమధ్య ఉండవలసిన వ్యవధిని, ఆ కార్యక్రమాలు నెరవేరడానికి అవసరమయ్యే పరిస్థితులనుకూడా సూచిస్తాయి.

నేటి సమావేశంచేసిన మరొక నిర్ణయం ముందుచర్య కార్యక్రమాలకు సంబంధించినట్టిదని తెలుస్తోంది. మూడవప్రణాళికలో కనిపించిన లోటును తీర్చేందుకు అత్యవసరంగా అమలు చెయ్యాలన్న భావంతో ఆ కార్యక్రమాలను చేపట్టాలని సమావేశం అభిప్రాయపడింది.

మూడవ ప్రణాళిక మధ్యకాలిక సమీక్ష బయటపెట్టిన ఈలోటు, ప్రధానంగా వ్యవసాయ రంగంలో కలిగిన అపజయం మూలంగాను, పరిశ్రమలలో కనిపించిన స్వల్పమైన తగ్గుదల మూలంగాను ఏర్పడింది.

ఏ ఏ రంగాలలో ముందుగా చర్య తీసుకోవాళ్ళో, వేటికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలో మారుస్తూ ప్రణాళికా సంఘం త్వరలో రాష్ట్రాలకు వ్రాసింది. ఇది ప్రధానంగా పారిశ్రామిక, విద్యుచ్ఛక్తి రవాణా కార్యక్రమాలకు సంబంధించినది.

సమావేశానంతరం ప్రణాళికా సంఘం అదనపు కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రణాళికకు సంబంధించిన పరిస్థితి యావత్తు ఇంకా అస్పష్టంగానే ఉన్నదనీ, తుదినిర్ణయాలు ఏవీ జరుగలేదనీ చెప్పారు.

ప్రణాళిక ఖర్చు విషయంలో ప్రణాళిక స్వరూప నిర్ణయ విభాగం, కొన్ని పరిశీలక బృందాలు, తమ తాత్కాలిక నివేదికలలో సూచించిన మొత్తాలలో తేడాలు ఉన్నాయి. దేశంలోనూ, విదేశాలలోనూ లభించగల సాధన సంపత్తి విషయంలో మరికొంత పరిశీలన జరుగవలసి ఉన్నది.

రాష్ట్రాల ప్రణాళికల విషయంలో ముఖ్యమంత్రుల అభిప్రాయాలను, అభివృద్ధి స్థూల స్వరూపాన్ని తెలుసుకుంటేగాని ప్రణాళిక ఖర్చు తుది అంచనాలను తయారుచేసే వీలు ఉండదని శ్రీ సింగ్ తెలియజేశారు.

చతుర్థ ప్రణాళికను రూపొందించే విషయంలో తరచు తడవకు ప్రస్తావనకు వస్తున్న వివిధ విధానాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించటానికి నేటి సమావేశంలో ప్రయత్నం జరిగిందని శ్రీ సింగ్ తెల్పారు.

ఈ సమస్యల్లో కనీస జీవన ప్రమాణాన్ని సాధించే సమస్య, పారిశ్రామిక స్వరూపం — ప్రధాన పరిశ్రమలపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలా, వినియోగ వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలా అనే విషయం, ఆదాయాల్లో కనబడుతున్న అసమానతలు, ఆర్థికాభివృద్ధిని త్వరితగతిని సాధిస్తున్నవని, లేనిది మున్నగునవి పరిశీలింపబడినాయి.

వివిధ విధానాలకు సంబంధించిన సమస్యలను లోతుగా పరిశీలించలేక పోయామని, క్రమేపీ వాటిని లోతుగా పరిశీలిస్తామని శ్రీ సింగ్ తెల్పారు. దానికిగాను ఒకటి లేక రెండు మూడు సమూహాలను తయారు చేసుకుని వాటిని ప్రణాళిక పరిమాణం, పెట్టుబడికి సంబంధించిన విషయాలు మున్నగు వాటిని ఎంతమేరకు మార్చవలసి ఉన్నదీ పరిశీలించటం అవసరమని ఆయన అన్నారు.

ఈ తెలాఖరున ప్రణాళికా సంఘం సంపూర్ణ సమావేశాన్ని జరుపునప్పుడు చతుర్థ ప్రణాళిక తాలూకు ప్రాథమిక లక్ష్యాలు నికరం చేయబడతాయని శ్రీ సింగ్ తెల్పారు. జాతీయాభివృద్ధి సంఘం చతుర్థ ప్రణాళికకు సంబంధించిన మెమొరాండంను పరిశీలించటానికి జూలై మొదటి వారంలో సమావేశమవుతుంది.

జాగ్రత్త వహించాలని ప్రధాని హితవు

చతుర్థ ప్రణాళికను రూపొందించటంలో తగు జాగ్రత్తను వహించాలని నేటి సమావేశంలో శ్రీ నెహ్రూ హెచ్చరించారని తెలుస్తున్నది. కార్యక్రమాలను చేపట్టేటప్పుడు వాటికి కల అవకాశాలను వాటియొక్క పరిణామాలను జాగ్రత్తగా ఆలోచించాలని ఆయన సూచించారు.

చతుర్థ ప్రణాళికలో వ్యవసాయ, గ్రామీణ రంగాలకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుతుందని, వ్యవసాయోత్పత్తిని పెంచాలంటే అందుకు అవసరమైన వివిధ వస్తువులు తగు పరిమాణంలో లభ్యంకావాలనీ, అనగా పారిశ్రామిక రంగానికి కూడా ప్రాముఖ్యత నియివ్వవలసి ఉంటుందని శ్రీ సింగ్ సూచించారు.

సుమారు రు 3200 కోట్లు విదేశీ ద్రవ్యాన్ని సేకరించటానికి యత్నించవలసి ఉన్నదని, తృతీయ ప్రణాళికలో విదేశీ ద్రవ్యానికి వేసుకున్న లక్ష్యం రు 2600 కోట్లు మాత్రమేనని ఆయన తెల్పారు.

ప్రయివేటు రంగంలోని పెట్టుబడి తృతీయ ప్రణాళికలోని ప్రయివేటు పెట్టుబడికన్నా చాలా ఎక్కువగా ఉండాలని భావిస్తున్నారు.

చతుర్థప్రణాళిక పెట్టుబడిపై ఆర్థిక మంత్రి ఉద్దేశాలు ఏమిటని ప్రశ్నించగా శ్రీ సింగ్ విదేశీద్రవ్యం లభ్యం కావటాన్నిబట్టి ప్రణాళికాంశాలను పరిశీలించవలసి ఉన్నదని కూడా ఆయన సూచించారని చెప్పారు.

అభివృద్ధిలో ప్రయివేటురంగానికి పెద్దవాటా యివ్వబడినందున ప్రయివేటురంగం అభివృద్ధిని కుంటువడచేయకుండా చూసిందుకు అవసరమైన చర్యలమగూర్చి నిశితంగా పరిశీలించాల్సి ఉన్నదని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా అభిప్రాయపడ్డారు.

ధరలపై దర్యాప్తు

కాంగ్రెస్ కార్యవర్గంచే ఉపసంఘం నియామకం

న్యూఢిల్లీ, మే 9 : ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన సమావేశమవుతున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నూతన కార్యవర్గం, ధరలపై ఒక ఉప సంఘాన్ని, విస్ (సచేతక్) వ్యవస్థను సమర్థంగా రూపొందించటానికి ఒక సంఘాన్ని నియమించింది. ధరలకు సంబంధించిన ఉప సంఘంలో శ్రీయుతులు జగజీవన్‌రామ్, డా. హరేకృష్ణమెహబూబ్, రామిరెడ్డి, బిభూతిమిశ్రా, ఎస్.ఎస్.మిశ్రా, శివాజీరావ్‌దేశ్‌ముఖ్, ఆర్.ఎస్. పంచాజర్ (కన్వీనర్) ఉన్నారు.

విస్ వ్యవస్థను గురించిన సంఘాలను ఉప నాయకులు ఎస్.ఎస్. ఘోష్, కె.సి.రెడ్డి ప్రధాన సచేతక్ శ్రీ సత్యనారాయణ్ సిన్హా, పార్టీ కార్యదర్శి హెచ్.సి.మధుర్‌లు ఉన్నారు.

శ్రీ బిదేష్‌కుల్‌కర్ణి కన్వీనర్‌గా ఒక పరిశోధన, గ్రంథాలయ సంఘాన్ని, ఉభయ సభ్యుల ప్రయివేట్ సభ్యుల వ్యవహారాల ఉప సంఘాలను గూడా కార్యవర్గం నియమించింది.

రాజధాని వార్తలు

కరువుభత్యం రు 10 పెంచాలని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మే 10 : ఇటీవల భారత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యాన్ని పెంచినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘం సమిష్టి కార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ ఆనందరావుతోట ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు యొక్క కనీస కోర్కెలు ఎంత న్యాయమైనవో గ్రహించగలదని అశిస్తున్నామని నేడు ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం కరువుభత్యాన్ని తాత్కాలికంగా రు 10 లకు పెంచాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ఒక వేతన నిర్ణయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, జీవనవ్యయ సూచితో కరువు భత్యాన్ని ముడిపెట్టే సమస్య మున్నగు విషయాలను పరిశీలించే అధికారాన్ని ఈ సంఘానికి యివ్వాలని ఆయన కోరారు.

ఏ. ఐ. సి. సి. కార్యవర్గం సభకు ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : మే 13 వ తేదీన బొంబాయిలో జరిగే అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ప్రత్యేకఆహ్వానితునిగా ఆహ్వానించారు.

న్యూజిలెండు హైకమిషనర్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 10: భారత్‌లోని న్యూజిలెండ్ హైకమిషనరు శ్రీ టి. డి. మాల్మంచ్, ఆయన సతికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి సమాఖ్య అధ్యక్షుడు యాజమాన్యసర్కం మే 12 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు సికింద్రాబాదులోని 'లిడో'లో విందు యిస్తున్నారు.

రైళ్ల సరాసరి రాకపోకలు

హైదరాబాదు, మే 10 : నిజామాబాదు—పూర్ణమీటర్‌గేజి సెక్షనులో నేటి మధ్యాహ్నంనుండి రైళ్ల సరాసరి రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయి.

నిన్న ముగాట్, నందెడ్ స్టేషన్లమధ్య ఒకగుడ్స్ బండి తాలుకు 11 వేగన్లు పట్టాలుతొలగి పడిపోవటంతో రైళ్లసరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, మే 11 : నిన్న ఉదయం హైదరాబాదులోని పీర్జాదీ కాగితంమిల్లుల మేనేజింగు డైరక్టరు శ్రీ పి. ఎల్. భండారి గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్లను కలుసుకున్నారు. నిస్సహాయుడైన ఆయనను శ్రీ ఆర్. వి. నాయర్ (తిరువాంకూరు) కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్, ఆయన సతి గవర్నరు దంపతులను దర్శించారు.

సోషలిస్టుపార్టీ సమావేశం

పాట్నా, మే 10 : ఈనెల 24 న ఇక్కడ జరవదలచిన సోషలిస్టుపార్టీ సమావేశాన్ని గడువులో జరవడానికి నిర్ణయించినట్లు పార్టీవర్గాలద్వారా తెలియవచ్చింది. మే 23 న గయలోనే పార్టీ జాతీయ కార్యవర్గంకూడా జరుగుతుంది.

గుంటూరు ఆస్పత్రినుంచి శిశువు మాయం

కూర్మాచార్యుల హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్ మే 11: గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రినుంచి నూరల మగశిశువు మాయమైనట్లు వచ్చినవార్త తమను, ప్రజలను ఆశ్చర్య చకితులను చేసినదనీ, ఇట్టి కృత్యాలను ఆ కట్టకపోతే ప్రభుత్వంమీద ప్రజలకు భక్తిశ్రద్ధలు క్రమంగా లోసిస్తాయనీ శ్రీ, కూర్మాచార్యులు (ఎం. ఎల్. సి.) ప్రకటిస్తున్నారు.

సినీ పారిశ్రామిక సహకారసంఘం సభ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు మే 10: ఆంధ్రప్రదేశ్ సినీ పారిశ్రామిక సహకారసంఘం తొలి సర్వసభ్య సమావేశం నారాయణ గుండలోని కార్యాలయ భవనంలో జరిగింది.

అడ్వకేటు శ్రీ వి. సి. రామన్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. పి. ఎ. ప్రకాశం, అర్. జానకిరాం, శ్రీ విద్యాసాగర్ ప్రసంగించారు.

ప్రారంభంలో సభ్యులు నటి శ్రీమతి కన్నాంబ మృతివట్ల సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలపు మౌనం పాటించారు.

సభాధ్యక్షుడు అభినయచాతుర్యం, గాన, నృత్యకళల్లో ఆరితేరినవారు మన రాష్ట్రంలో అనేకులు ఉన్నారని కాని అవకాశాలు లేనందున వారు వెలుగులోనికి రాలేకపోతున్నారని అన్నారు. ఇటువంటి సంఘాలు అట్టి వారికి అవకాశాలను కల్పించి ప్రోత్సాహం యివ్వగల పనికూడా ఆయన పేర్కొన్నారు.

దేనా బ్యాంక్

తమ 137వ బ్రాంచి
మదరాసులో రెండవది
మౌంట్ రోడ్‌లో
1964 మే 12వ తేదీన తెరిచెదరు

* మదరాసులోని మా మొదటి కార్యాలయము—
193-4, నేతాజి సుభాష్‌చంద్ర బోస్ రోడ్డులో వున్నది.

* నాగపూరు, ఇందోర్, జయపుర్‌లో
మా బ్రాంచీలను త్వరలోనే తెరచెదరు.

మొత్తం అమాలుయ పున్న నిధులు రు. 66 కోట్లు దాటియ

దేవకరన్ నాన్‌జి బ్యాంకింగ్ కం. లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: దేవకరన్ నాన్‌జి బిల్డింగ్స్
17, హార్నిమన్ సర్కిల్, బొంబాయి1.
137 కార్యాలయాలు,
41 సేఫ్ డిపాజిట్ వాల్ట్‌లు
ప్రవీణ్‌చంద్ర వి. గాంధి మానేజింగ్ డైరెక్టరు

DE/T/120

మీ శిరోజములకు కొత్త శోభ

స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను భాగనుగాను ఉంచుతుంది



కాస్త్రిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాసుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విభజించండి. మధ్యభాగమునుపైకెత్తి మరిపెట్టి పీటగా ప్రక్కకు దువ్వండి. మిగతారెండుభాగములను అడ్డుగా ఆ దువ్వి దువ్వటం రెండువైపులా దువ్వండి. అలంకార వస్త్రములో ఆ దువ్వెన శుభ్రంగావించండి. దువ్వి క్రిందివైపు వెనకభాగమును దువ్వినట్లే, మృదువైన శిరోజము లకు పూర్తిగా అందమైన స్టయిల్ సమకూడుతుంది.

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ 'మయూర్'

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

Shilp: SOHS Trd.

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి
(స్థాపితం : 1937)
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
5-6-1964 న రాజమండ్రి నుంచి బయలుదేరును.
చంద్రగ్రహణ స్నానము బదరీ క్షేత్రమందు లభ్యమగును. గంగా పుష్కర స్నానములు కాశీ గంగా నదియందున్నూ, ప్రయాగలోను, హరిద్వారమునందున్నూ లభ్యమగును. టూరిస్టు స్పెషల్ కేరేజీలో ప్రయాణము.
వివరములకు :
కె. యల్. యన్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.

మద్రాసు యూనివర్సిటీ

మద్రాసు యూనివర్సిటీ రిజిస్టర్డు గ్రాడ్యుయేట్ల జాబితాను సవరించుటకై రిజిస్టర్డు గ్రాడ్యుయేట్లకు వారి సరియైన చిరునామాలు మరియు జాబితా సవరణకు ఉపయోగకరమగు ప్రామాణిక సమాచారము ఏదైనను తెలుపవలసినదిగా రిజిస్టర్డు ఉత్తరములు పంపబడినవి. ఇటువంటి సమాచారములు 30—5—64 వ తేదికి మించకుండా రిజిస్ట్రారువారికి పంపవలెను.

యూనివర్సిటీ బిల్డింగ్సు, చేపాక్, మద్రాసు—5. } వి. ఎం. తిరునారాయణన్, రిజిస్ట్రారు.

జవిమ్మావారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

సలహాలు యిచ్చుటకు నెలవారి సమాయములు
(మే నెలనుండి అమలు)

స్థలము	తేదీ	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	అజంతా హోటల్, ట్రంక్ రోడ్.
తెనాలి	12	ఉ. 9 నుండి 12	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	—డిటో—	రాజ్ మహల్ లాడ్జి, రైల్వే స్టేషన్ దగ్గర.
గుంటూరు	14	—డిటో—	మెట్రో మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
విజయవాడ	15	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	వెల్‌కం హోటల్, గాంధినగర్, విజయవాడ-3.
రాజమండ్రి	16	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	మెస్సర్స్ ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీస్‌పేట
మదనపల్లి	28	ఉ. 9 నుండి 12	బృందావన్ లాడ్జి.
చిత్తూరు	30	—డిటో—	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్రా మంటపం వీధి.

జవిమ్మా వెంకటరమణయ్య & సన్సు,
"మహేంద్ర నివాస్"
లేబర్ వెల్‌ఫేర్ సెంటర్ సమీపము
వివేక్ నగర్, ముషీరాబాద్ పి. ఓ.,
చిక్కడపల్లి, హైదరాబాద్-20 (ఎ.పి.)

కామన్వెల్తు ప్రధానుల సభ

దక్షిణ రొడీషియాకు 'పరిమిత ఆహ్వానం' వెళ్లే సూచన

లండన్, మే 11 : కామన్వెల్తు ప్రధానుల సమావేశం సందర్భంలో దక్షిణరొడీషియా ప్రధాని స్మిత్‌కు 'పరిమితమైన ఆహ్వానం' పంపబడవచ్చుననీ ఆ దేశపు స్వాతంత్ర్యంగురించీ, స్వాతంత్ర్యం పొందబోయే తదితర ప్రాంతాలగురించీ జరిగే చర్చలకుమాత్రం ఆయన హాజరు కావచ్చుననీ అధికార వర్గాలు తెలుపుతున్నాయి

ఈ విధమైన ఆహ్వానం పంపే విషయమై కూడా ఇప్పుడు బ్రిటన్ ప్రధాని హ్యారల్డ్‌కీ ఇతర కామన్వెల్తు నాయకులకీ మధ్య చర్చలు జరుగుతున్నవని స్థానిక పత్రిక ఒకటి ప్రచురించింది. దానిపైనే వ్యాఖ్యానిస్తూ ఆ అధికారవర్గాలు ఇంకా ఇట్లా అన్నారు: జరగటానికి వీలైనవాటిలో ఇదొకటి. అయితే కామన్వెల్తు నాయకుల మధ్య చర్చలు ఇంకా పూర్తికాలేదు. అసలు శ్రీ స్మిత్‌ను ఆహ్వానించే విషయమై తమ అభిప్రాయాలను ఇంతవరకూ బహిరంగపరిచేశాము మాత్రమే తెలియజేశాయి. ఆతరువాత ఏమి జరుగుతుందనేది ఇప్పుడప్పుడే చెప్పలేము.

మీరూ అంగీకరిస్తారు



టాటా-ఫిన్లే టీ

సాటిలేని టీ!

తాజా టీ
తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో మరకీతముగా భద్రపరచుతారు.

పరిమళమైన టీ
అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

ఉత్తమ టీ
టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చిక్కగా రుచికరంగా వుంటుంది.

టాటా-ఫిన్లే టీ త్రాగండి;
ఆనందము అందుకోండి!

ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్సులోను టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది:-
స్పెషల్ బ్లెండింగ్—సుందరమైన టిన్ లిరిక్—ఇంగాడు రంగు ప్యాకెట్
మిలాన్—వెండి రంగు ప్యాకెట్
షాన్—నీలి రంగు ప్యాకెట్

81-TFN-5-TEL

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ వైశాఖ శుద్ధ పాడ్యమి 1964 సం॥ మే 12 మంగళవారం సు॥ పాడ్యమి రా. 10 51; కృత్తిక రా. 9-50; వర్జ్యం ప. 11-16 ల 12-40 కు.

శు॥ విదియ మే 13 బుధవారం బు॥ విదియ సా. 7-13; రోహిణి సా. 7-1; వర్జ్యం ప 11 57 ల 1-22 కు; వర్జ్యం రా. 12-1 ల 1-27 కు.

ఆంధ్రపత్రిక

బరులేయు: యొనరించిన
నరవరి యుపాయము: తన మనంబునకుగ: ద
నొరులకు: నుపాయముగ
పరాయణము పరమధర్మపథములు కెలనీ.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ వైశాఖ శుద్ధ పాడ్యమి
మంగళ వారం

విమానబలం

మన దేశంలో మొట్టమొదటి సారిగా శబ్దవేగాన్ని మించిన జెట్ యుద్ధ విమానాలను తయారు చేసి విమానబలానికి అందివ్వగలగటం నిజంగా మహత్తరమైన విషయం; భారత విమానబలం చరిత్రలో ఒక ఉజ్వలఘట్టానికి ఇది నాంది ప్రపంచంలో పురోభివృద్ధి చెందిన పెద్ద రాజ్యాలతో పాల్చి చూచినట్లయితే భారత విమానబలం ఇంకా శైశవస్థితిలో ఉన్నట్లు కన్పించవచ్చు; అయినా తనకు కావలసిన ఆధునిక జెట్ యుద్ధ విమానాలను నిర్మించుకోగల స్థాయికి వచ్చిందంటే, భారత విమానబలం అనతి కాలంలోనే పటిష్టమైనదిగా గాగలదనడంలో సందేహం లేదు.

ఇప్పుడు సుప్రసిద్ధ జర్మన్ ఇంజనీర్ డా॥ కుర్ట్ టాంక్ తోడ్పాటుతో హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ ప్రారంభమైనప్పటి నుండి ఈ హెచ్. ఎఫ్. 24 జెట్ విమానం, ప్రపంచంలో అత్యాధునికమైన జెట్ విమానానికి ఉండే లక్షణాలన్నీ కలిగిన విమానం; బాంబులు, 33 మిల్లిమీటర్ల శీత ఘన్నులు, రాకెట్లు, భూ దితాస్త్రాలు మొదలైన మారణాస్త్రాలు అమర్చిన ఈ విమానం శత్రువుకు సింహ స్వప్నంగా ఉండగలదనడంతో సందేహం లేదు. ప్రాథమికమైన సమస్యలన్నీ త్వరగా తేమల్చివేసి, పట్టుమని స్వల్ప కాలంలోనే ఇటువంటి విమానం నిర్మించగలిగారంటే, ఇది హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ సామర్థ్యానికి భారత ఇంజనీర్ల కౌశలానికి నిదర్శనం.

సుమారు పాతికేళ్ల క్రితం హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ ప్రారంభమైనప్పుడు అది కేవలం విమానాల మరమ్మతుకోసం ఉద్దేశింపబడిందే కాని మైసూరు, భారత ప్రభుత్వాలు కలసి ఈ కంపెనీని తీసుకొని ఇక్కడ విమానాలు తయారుచేయాలని నిర్ణయించడంతో విధానం మారిపోయి, విదేశీ కంపెనీల సహకారంతో వాంపైర్ జెట్, గ్నాట్ జెట్ విమానాల ఉత్పత్తి ప్రారంభమైంది. హెచ్-2 శిక్షణ విమానం, పుష్పక్, కృషిక్ విమానాలు, జెట్ శిక్షణ విమానం, ఇవేగాకుండా డార్ ఇంజన్లు, ఇవన్నీ హెచ్. ఎఫ్. 24 విమానానికి ఉపయోగించే 'అర్వియా' 703' ఇంజన్లూ తయారుచేస్తూ, ప్రపంచంలో ఆధునిక విమాన నిర్మాణసంస్థల్లో దేనికీ తీసిపోదన్న పేరు సంపాదించింది. పది, పదిహేనేళ్లలో ఈ కంపెనీ ఇంత అభివృద్ధి సాధించిందంటే సామాన్యమైన విషయం కాదు.

భారత దేశంపై చైనా దండయాత్ర చేసిన ఫలితంగా నేఫా, లడాక్ రంగాలకు సైన్యాలను, ఆ సైన్యాలకు కావలసిన సామగ్రిని చేరవేయడంలో గాని, విమాన యుద్ధం సంభవిస్తే శత్రువును జయప్రదంగా ఎదుర్కోగలగడంలో గాని మనం చాలా వెనుకబడివున్నామని, విమానబలంలో మనశక్తి చాలా ఎరిమితమైందని గ్రహించడం జరిగింది. ఈ లోపాన్ని పూరించుకోడానికి గత రెండేళ్ళలో భారత విమానబలం రష్యానుంచి కొన్ని భారీరవాణా విమానాలు, కెనడా నుండి 16 ఆరిబు విమానాలు, అమెరికా నుండి 24 ప్యాకెట్ విమానాలు సంపాదించింది. అయితే విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా నిర్మించుకోగలిగినప్పుడుగాని విమానబలం స్వయం పోషకం కాదన్న ఉద్దేశ్యంతో కాన్పూరులో ఎవ్రో '748' విమానాల ఉత్పత్తిని పెంచుతూ, శబ్దవేగాధిగామియైన రష్యన్ మిగ్ '21' విమానాల ఉత్పత్తికి ఒక కంపెనీని ఏర్పాటుచేయడం, హెలికాప్టర్ల ఉత్పత్తికి ఫ్రాన్స్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ కృషి తేలికగా త్రోసివేయతగ్గది కాకపోయినా ప్రస్తుత అవాంతర పరిస్థితిలో, మన అవసరాలకు తగ్గట్లుగా మాత్రం లేదు. మనకు కావలసిన 'ఎఫ్ 104' శబ్దవేగాధిగామి విమానాలు అమెరికా ఇవ్వడానికి నిరాకరించింది; పోనీ 'మిగ్ 21' విమానాలనైనా ఇంతలో నిర్మించుకోగలమా? ఈ కంపెనీ ఏర్పాటై రెండేళ్ళవుతున్నా ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభమవుతుందో తెలియదు; కంపెనీకిచ్చే పరవతి విషయం, విమానంలో అమర్చే ఇంజన్ విషయం ఇంకా సమస్యలుగానేఉన్నాయి. ఈ హెచ్. ఎఫ్. 24 విమానాలు ఇంతిలో ఎన్ని భారత విమాన బలానికి సమకూర్చగలరో తెలియదు. అలాగే ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరినా హెలికాప్టర్ల నిర్మాణం వ్యవహారం నత్తనడకలా ఉంది. ఇక కాన్పూరులో నిర్మిస్తున్న 'ఎవ్రో' రష్యన్ ఎ. ఎన్ 12 రకం విమానానికి గాని, అమెరికన్ సి. 130 రకం విమానానికి కాని సరిపోలదు.

విమాన బలాధిక్యత గల రాజ్యాలలో ప్రముఖస్థానంలో ఉన్న చైనాకు దీటు కావాలన్నా, అమెరికన్ విమానాలతో బలసంపన్న మౌతున్న పాకిస్థాన్‌కు పైచేయిగా ఉండాలన్నా, మన విమానబల వ్యవహారం త్వరితంలో మందకొడితనం పోవాలి; హెచ్. ఎఫ్, 24 విమానాలను తగినంత సంఖ్యలో ఉత్పత్తి చేయడమేగాక, శబ్దవేగాన్ని కి రెట్టింపు వేగంగల మాచ్ II ఇంజన్‌ను కూడా త్వరలో తయారు చేయగలగాలి; అలాగే 'మిగ్ 21' విమాన ఉత్పత్తి కార్యక్రమాన్ని త్వరితం చేయాలి. ఈ విమానాలకు అవసరమైన ఎలెక్ట్రానిక్ పరికరాలు, రాకెట్, భూ దితాస్త్రాల నిర్మాణం విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి.

పోప్ పాల్ హితవు

వాటికన్‌సిటీ, మే 9: లౌకిక సైనిక ఆత్మాహుతి పోరాటాన్ని సాధించకుండా అణ్వస్త్రయుద్ధాన్ని సాధించటంలో యూ॥ ఎస్ ఎస్ 'సాటర్న్' అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో దొర్కుకుండా చూసుకోవాలని పోప్ పాల్ నేడు వాటికన్‌లో హితవు చెప్పారు.

కాశ్మీర్ సమస్య:

పాక్, భారత్‌లే చర్చించుకోవాలని మండలి భావం

ఈ వారంలో మండలి చర్చల సమాప్తి : తృతీయ పక్షం జోక్యానికి పాశ్చాత్యుల ప్రయత్నం

ఐక్యరాజ్యసమితి, మే 10:

భద్రతామండలిలో కాశ్మీర్‌పై చర్చ ఈ వారంలో ముగియగలదని, వివాదంపై ఉభయపక్షాలు ముఖాముఖిచర్చలు కొనసాగించదగునని మండలి అధ్యక్షుడు శ్రీ రోగర్ నేడో బహుశా విజ్ఞప్తిచేయగలరని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

మండలి సభ్యులు తమ మధ్యను, భారత్, పాకిస్థాన్‌లతోను వారంతలో సంప్రదింపులు జరిపారు.

సోమవారం మధ్యాహ్నం (భారత కాలమానం ప్రకారం తెల్లవారితే మంగళవారమునగా ఒకటిన్నర గంటలకు) మండలిలో కాశ్మీర్‌పై చర్చ పునః ప్రారంభమై నప్పుడు పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో గత గురువారంనాడు భారత ప్రతినిధి సంతకం నాయుకుడు శ్రీ ఎస్. సి. చాగ్లా చేసిన ప్రసంగానికి సమాధాన మివ్వగలరని తెలుస్తున్నది. నాడు శ్రీ చాగ్లా చాలా ఘాటైన ప్రసంగం చేసినట్లు సమితి వర్గాల వారు భావిస్తున్నారు.

గత గురువారం సాయంకాలం, మండలి సమావేశం వాయిదావడిన మీదట సభ్యులు జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో భారత పాకిస్థాన్ ప్రభుత్వాల ముఖ్యులతో సంప్రతింపులు జరపడమే శ్రేయస్కరం ఉత్తమ మార్గమని అనుకొన్నారు. ఉభయదేశాల దేశీయాంగ మంత్రులు కలుసుకొని కొంత ముందుకు వెళ్ళినప్పుడు వాటిని కొనసాగించవ్యవచ్చు శ్రేయస్కరమంటున్నారు. మండలి చర్చలలో షేక్ అబ్దుల్లా పాల్గొనడానికి పాకిస్థాన్ సూచనకు సభ్యులు సమ్మతించలేదు.

అమెరికా వైఖరి

భారత్-పాకిస్థాన్ చర్చలలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ఏదో ఒక విధంగా పాల్గొనాలని అమెరికా ప్రతినిధి శ్రీ ఫ్రింట్జన్ పునరుద్ఘాటించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. ఇందుకు సోషలిస్ట్ ప్రతినిధి శ్రీ ఫెడరెంకో అభ్యంతరం చెప్పినారట. మధ్యవర్తిత్వ ప్రతిపాదనను భారత్ ఈవరకే త్రోసివుచ్చడం ఎలా వుంచి, సమితి ప్రధాన కార్యదర్శి అయిన థాంట్ మరొక్కసారి బి టీమ్ జోక్యంవల్ల మేలుకంటె కీడే జాస్తి అని అన్నారు.

ఈ వారంలో జరిగే చర్చలలో పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు కొందరు అమెరికా వైఖరిని యింకా వర్ణించగలరనుకొంటున్నారు. సంప్రతింపుల సమయంలో ఉభయపక్షాలూ మూడవదేశం లేదా ఓ ప్రముఖుని సహాయం అవసరమని యిటీవల సమితి ప్రధాన కార్యదర్శి సంప్రతింపులకు తీసుకోవచ్చునని వారు సూచించవచ్చునని కొంటున్నారు.

మరొక సూచన

ఉభయపక్షాలు ఎప్పటికప్పుడు తమ కష్టసిన సమితి ప్రధాన కార్యదర్శికి నివేదిస్తూ వుండాలని పాశ్చాత్యరాజ్యాల తరఫున ఒక ప్రతిపాదన ప్రచారం చెయ్యబడుతూ వున్నది. సమాచారం తెలుసుకోడానికి గా ఐక్యరాజ్య ప్రధాన కార్యదర్శిని రంగంలోకి తీసుకువస్తే తదుపరి కార్యక్రమాలకు నాంది పలికినట్లుంటుందని పాశ్చాత్య వర్గాలు అభిప్రాయపడుతున్నట్లు తోస్తున్నది.

ఇప్పటి సంచలన ప్రకారం మండలిలో నార్వే, మొరాకోలు ప్రతిపాదించనున్నవి

పాటిల్‌తో అబ్దుల్లా చర్చలు

బొంబాయి, మే 10: భారత హోమ్ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో షేక్ అబ్దుల్లా నిజ గుణవర్తనపు కాశ్మీర్‌గురించి, ఇతర విషయాలగురించి చర్చించారు.

అనంతరం అబ్దుల్లా విలేకరులతో ముచ్చటిస్తూ తన అభిప్రాయాలను పాటిల్‌కు తెలియచేసానని, ఇంకా ఇదమిద్ధమైన ప్రతిపాదన ఏదీ రూపొందలేదని చెప్పారు. బాధ కలిగించే సంకేతాలు తొలగించడం తన ప్రథమ కర్తవ్యమని అబ్దుల్లా చెప్పారు. కాశ్మీర్ సమస్య చిరకాలం అపరిష్కృతంగా వుండరాదని కోరారు.

కాశ్మీర్ చరిత్రగురించి తాను మాట్లాడదలచలేదన్నారు.

శ్రీ పాటిల్ కూడా విలేకరులతో ముచ్చటిస్తూ భారత్, పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడడానికి షేక్ చాలా ఆదుర్దా పడుతున్నారన్నారు.

నెహ్రూతో కరణ్ సింగ్ సమావేశం

న్యూఢిల్లీ, మే 10 సర్దార్ ఇందిరా సింగ్ డాక్టర్ కరణ్ సింగ్ ప్రధాని నెహ్రూతో గంటకు పైగా సంభాషించారు.

కేంద్రప్రభుత్వంలో పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారినికూడా డాక్టర్ కరణ్ సింగ్ కలుసుకొన్నారు.

"కాశ్మీర్ విలీనం అంగీకరించం" భారత్‌పై అయూబ్ ఆఖండాలు

కరాచీ, మే 10: జమ్మూ కాశ్మీర్‌లను భారత్ అక్రమంగా కలుపుకోడానికి పాకిస్థాన్ ఎన్నటికీ అంగీకరించబోదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ గతరాత్రి యిక్కడ నొక్కి చెప్పారు.

కరాచీ న్యాయవాదుల సంఘం చేసినవిందులో లయన్ ప్రసంగిస్తూ, భారత్ ముస్లిములను వెళ్ళగొట్టడం అదేవిగా పెట్టుకొన్నదని ఆరోపించారుకూడా. అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌నుంచి పాకిస్థాన్ అక్రమ వలసీకులను భారత్ వెళ్ళగొట్టడం దృష్టిలో పెట్టుకొనాలని ఆ 'రంగు' వేసినట్టు పరిశీలకులు భావిస్తున్నారు. ముస్లిములను భారత్‌నుంచి వెళ్ళగొట్టడం జరుగకుండా పాకిస్థాన్ శక్తి కొందీ ప్రయత్నిస్తుందన్నారు. భారత్ వైయత్నాల యిప్పుడు లభించిన ఫోరామే సమస్యలు తప్పుమీద తప్పనని ఆరోపించారు.

పోగుదేశాలతో సరిపడ్డు వివాదాలను పరిష్కరించుకోవలిసిన మని, భారత్‌తో అది సాధ్యపడక పోయినందుకే తప్ప పాకిస్థాన్‌ది కాదన్నారు.

బికనీర్‌కు కాశ్మీర్‌కు పోలిక

కర్ణిసింగ్ వివరణ

న్యూఢిల్లీ, మే 10: కాశ్మీర్ చేరిక సమస్యను తిగడేడడం భారత్‌ను బలహీనపరచడానికి, దేశం చిన్నదానికాదనికి దోహదంచేస్తుగలదని బికనీర్‌మహారాజా శ్రీ కర్ణిసింగ్ (పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ నేడిక్కడ వాచ్చరించారు.

బికనీర్‌సంస్థానం భారత్‌లో చేరడానికి జమ్మూ, కాశ్మీర్‌లు చేరడానికి న్యాయశాస్త్రరీత్యా భేదంలేదని. పాలకుడు విలీనం బ్రిటిష్ పార్లమెంటు చేసిన మరుక్షణంనుంచి అది ఎల్లకాలాలకు ఉభయపక్షాలకు శిరోధార్యమై వుంటుందని అయన అన్నారు. న్యాయశాస్త్ర రీత్యాకూడా దానికి ఉభయపక్షాలు కట్టుబడి వుండవలెనన్నారు.

విలీనీకరణ సమయంలో మైనారిటీ సంస్థానాల ప్రజలతో సంప్రతించలేదని కొందరు చేస్తున్న వాదనలు సరిఅయినవికావనటూ పార్శ్వభావాదికారం అంతమొందగానే సంస్థానశీలురు భారత్, పాకిస్థాన్‌లలో ఒకదానిలో చేరగలియుటకు హక్కు కలిగివున్నటు, అదే చివరిమాట అయినట్లు ప్రకటన చెయ్యబడి వున్నదని, భారత స్వాతంత్ర్యచట్టంలోకూడా ప్రజలతో సంప్రతింపాలనిలేదని శ్రీ కర్ణిసింగ్ చెప్పారు.

మదరాసు నగరానికి కృష్ణాజలాల సప్లయి

ఆరు మాసాల్లో స్పష్టమైన నిర్ణయం

మదరాసు, మే 10: కృష్ణ నీరు మదరాసు నగరానికి ఇంకా ఎంతకాలానికి లభ్యమయ్యేదీ మరో ఆరుమాసాలలో స్పష్టంగా చెప్పగలనని కేంద్ర సిటిసనరులు, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డా॥ కె. ఎల్. రావు నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

కృష్ణాజలాలలో సంబంధంవున్న అన్ని రాష్ట్రాలు ఈ విషయంలో స్నేహంగా తమ అంగీకారాన్ని తెలిపిన్నట్లు ఒక సంవత్సరం అయింది. మదరాసు నగరానికి ఖచ్చితంగా నీరు అభించేటందుకు మరో పదిసంవత్సరాలు పడుతుందా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా డా. రావు పైవిధంగా చెప్పారు.

ఒక రిప్పర్ రాజధాని అయిన మదరాసుకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించటం అత్యధిక ప్రాధాన్యంగల విషయమన్నారు.

నీటిసరుల పథకాల విషయంగాన్ని గురించిన ఒక పత్రానికు వివిధ ఖర్చేసిన పథకాల ద్వారా లభ్యం చేయబడిన నీటిసరులలో 80 శాతంపరకు యిప్పుడు వినియోగించబడుతున్నదని కేంద్రమంత్రి జవాబు చెప్పారు. రెండవ పథకాలకు ఆఖరున 48 శాతం నీరు వినియోగం అవుతూవుండేది.

దక్షిణమండల విద్యుత్ సమీకరణ పథకాన్ని అమలు జరపటానికి చర్యలు తీసుకుంటున్నామని ఈ విషయంలో కృషి జరుగుతున్నదని తెలిపారు.

సమానత్వ సిద్ధాంతాలు

—ఒక పరిశీలన

శ్రీ లార్డ్ ఆయనల్ రోబిన్స్

సమానత్వం అనే పదం సమకాలిక వినాదంగా ఉంది: సర్వం సమానంగా ఉండాలనేది ఈ తరం ప్రత్యేక లక్షణం: అతివాద ఉద్యమంలో అంతర్భాగమైన ఇతరత్రా భావాలకు రూపకల్పన జరగడమో, లేదా వాని ఆకర్షణ శక్తిని కోల్పోవడమో జరిగిపోయింది. జాతీయీకరణ అనే దానిమీద ఆకర్షణీయంగా ఉండే మేరి ముసుగు తొలగిపోయింది. కాని సమానత్వం అనే భావనను గురించి ఇంకా అలా జరగలేదు. అతివాదుల మనుకునేవారు వాంఛనీయమని భావించేటంతగా, మనం సమానత్వ సాధనలో ముందుకుపోయినా (అదెలా జరిగిందీ ముందు ముందు వివరిస్తాను) వారి హృదయాలలో మాత్రం సమానత్వ సాధనేచ్ఛదే ఇంకా పైచేయిగా ఉంది: సోషలిజం (నేది సమానత్వానికిసంబంధించిన దని ప్రొఫెసర్ టీవిన్ చెప్పాడు. శ్రీ కోల్డార్ వ్రాసిన ఆకర్షణీయమైన గ్రంథం (An expenditure tax) కూడా ఈ భావ ప్రేరణతో వ్రాసిందే. మొత్తంమీద సమానత్వమనేది సాధించవలసిన ఒక ఆశయంగా మనకాలపు ప్రధాన సమస్యగా ముగ్గులో ఉంది. అయితే కొన్ని వర్గాలలో ఇది, పరభాగ్యోన జీవిత కాంక్షకు (Snobism) ప్రాతిపదికగాఉంది. సర్వం సమానంగా ఉండాలనే వినాదానికి అంగీకరించనివారిని, ఒక విధంగా నైతికంగా తక్కువస్థాయిలో ఉన్నట్టు పరిగణించడం జరుగుతూవుంది.

ఈ సమస్యను మన మిప్పుడు వాస్తవిక దృష్టితో చర్చించాలంటే, కొన్ని వ్యత్యాసాలను పరిగణించడం అవసరం: సమానత్వం అనేదానిని ఒక ఆశయంగా తీసుకుంటే దానికి విభిన్నమైన అర్థాలు ఉండగలవు. వీటిని ముందుగా స్పష్టంగా విడదీసుకుంటే తప్ప, నిరుపయోగమైన వాదన తికమక సంభవం కాగలదు. ఒక రకమైన సమానత్వానికి అనుకూలంగా, మరొక రకమైన సమానత్వానికి సంబంధించిన వాదోపవాదనలు గుప్పించి, విపరీతమైన ఆవేశం పుట్టేటట్టు చేయడం చాలా సులభం. ఉదాహరణకు ఒక వ్యక్తికంటె మరొక వ్యక్తి అదనంగా సంపాదించకుండా నిరోధించడానికిగాను, వారి వారి జాతిని లేదా శరీరాన్ని బట్టి ను రంగును ఉదాహరించి, సందర్భానుసారంగా వాదన చేయవచ్చు. మహిళలు పురుషులకువలెనే సమానస్థాయిలో వైజ్ఞానిక వృత్తులలో ప్రవేశించడాన్ని నిరోధించడం అన్యాయమనుని మీరు భావించినప్పుడు, అదే ప్రాతిపదికమీద, విభిన్న వ్యక్తులు భిన్న రకాల ఆస్తి పాస్తులను కలిగి ఉండడం అన్యాయమనే భావం కూడా మీలో ఉండితీరాలని తలంచబడుతుంది.

కనుకనే, నేను గమనిస్తున్న దానినిబట్టి, ఆరంభంలోనే సమానత్వానికి సంబంధించిన స్థూలమైన మూడు వ్యత్యాసాలను చట్ట సమానత్వం, అవకాశ సమానత్వం, అదాయం-సంపద సమానత్వం—అనేవానిని గమనించడం అవసరం. ఇందులో నే నిప్పుడు చర్చించదలచినది ఆదాయం—సంపద సమానత్వం, దాని విభాగాలను గురించి మాత్రమే. అయితే ఈ చర్చలో ఈ మూడింటి స్థానాన్ని గురించి ముందుగాఒకటి రెండుమాటలు చెబుతాను.

2

ముందుగా చట్ట సమానత్వం (Equality before law) సంగతి చూద్దాం. ఇది వాంఛనీయమని ఇప్పుడు పెద్దగా వాదించవలసిన అవసరంలేదు. నాజీల ఓటమి తర్వాత ఇదెక్కడా వివాదాంశంగా లేదని చెప్పడం సరికాదు. చట్ట అసమానత్వమనేది కొనసాగే ప్రాంతాలు ఇంకా చాలా ఉండడమేకాక, కొందరు మేధావులు దానిని సమర్థించడం కూడా జరుగుచున్నది. దక్షిణ ఆఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్‌కు ఈ రకమైన సమానత్వంమీద నమ్మకంలేదు. సరిపాలనావిధానాలలో కూడా ఒకే ప్రతిపత్తిలోవున్న విభిన్నమైన తెగలవారిని విభిన్నంగా చూస్తున్న సందర్భాలు కూడా బ్రిటన్‌లో ఉన్నవి. అడ్డెల కంట్రోలుకు సంబంధించిన చరిత్ర ఇందుకు ఉదాహరణ. దానిని తొలగించడానికి కూడా కృషి జరిగింది. ఏమైనప్పటికి బ్రిటన్‌లో, కనీసం సుప్రభావ ధోరణికల వర్గాలు, చట్ట సమానత్వం మూల సూత్రాలను కాదనడం లేదని స్థూలంగా చెప్పుకొనవచ్చు.

అయినప్పటికీ ఈ రకమైన నమ్మకానికి గల కారణాలను వివరించడం అవసరం. ఇందుకు సంబంధించిన యోచనలో తికమక చాలా ఉంది: ఈ నమ్మకం జీవన సమానత్వ (Biological equality) సూత్రాలమీద ఆధారపడి ఏర్పడిందికాదు. ప్రకృతిలో జంతువులుకాని, వృక్షాలుకాని ఏవిధమైన సమానత్వాన్ని సూచించలేదు. మానవుల సంగతి ఇందుకు విరుద్ధమని అనడం అతిశయోక్తి కాగలదు. మామూలు అనుభవం కూడా విభిన్నత్వాన్ని తెలియజేస్తూఉంది. వయోజనులలో కానవచ్చే విపరీత వ్యత్యాసాలకు కారణం ప్రకృతి అనడంకంటె, వారి పెంపకంలో వచ్చిందనడం సబబు కాగలదు. ఇందువల్ల ఏర్పడే అసమానత్వాన్ని తొలగించడానికి సహేతుకమైన కృషి శక్తికొదీ జరగవలసి ఉంది. అయితే మానవులలోని వ్యత్యాసాలన్నింటికీ మూలం వారి పెంపకంలో ఉందని అనడం మనను మనం మోసం చేసుకొనడమే అవుతుంది. పసితనం మొదలు పెద్దతనం వరకు ఎంతగా విద్యాబోధన చేసినా విద్యార్థులందరూ అగ్రశ్రేణిని, లేదా ద్వితీయశ్రేణిని అందు కొనలేరనేది ప్రతి ఉపాధ్యాయునికి అనుభవైకవేద్యం. దీనిని ఎవ్వరైనా ఎలా కాదనగలరో నాకు ఆశ్చర్యంగా ఉంది. చట్ట సమానత్వమనేది, మేధాశక్తినిబట్టి మినహాయింపులతో అమల జరపాలంటే, మానవులలో అర్హులైనవా రెందరు అనర్హులుగా మిగిలిపోగలరనేది ఆలోచించండం అవసరం.

చట్టం అనేది ఒకటి ఉండడం స్వేచ్ఛా సమాజానికి ప్రధాన లక్షణం. నిరంకుశత్వం సాగే సమాజంలో అది ఉండదు. సమాజంలో భౌతికంగాను, మానసికంగాను వ్యత్యాసాలు ఉన్నంతమాత్రాన, చట్టం అమలు జరగడంలో వీనిని పరిగణించడం సమర్థనీయంకాదు. నేరంచేసినందుకు శిక్షించడంలోను, కంట్రాక్టు బాధ్యతలు అమలు జరుపడంలోను, అతడు మేధావంతుడా లేక సామాన్య కార్మికుడా అనే దానినిబట్టి చట్ట నిబంధనలు విభిన్నంగా పనిచేయవు. ఇలా విభిన్నంగా చట్టం అమలు జరగాలనడం లిబరల్ సమాజ ప్రాతిపదికకు వ్యతిరేకం. మానవులలో ఎవరు "చట్టానికి అతీతులు", ఎవ్వరు "చట్టానికి లోబడినవారు" అనేది మన మెలా చెప్పగలం? ఇంత బృహత్తరమైన బాధ్యతను ఎవ్వరు భరించగలరు?

3

అవకాశసమానత్వ (Equality of opportunity) సూత్రాలకు సంబంధించిన పరిస్థితి ఇంత సులభం కాదు. ఈ సూత్రం కూడా వాంఛనీయమైనదే నని అంగీకరించడానికి మనలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఏదో ఒక చట్ట నిబంధన లేదా కులసంబంధమైన నిషేధాలతో ఒక యువకునికి నిర్ణీతమైన ఉద్యోగానికి అవకాశాన్ని నిరాకరించడం అన్యాయమని, అవాంఛనీయపద్ధతి అని మనం తప్పక అంగీకరిస్తాము. ఇది చట్ట సమానత్వం అనే మూల సూత్రాన్ని కాదనడమేనని కూడా అంగీకరిస్తాము. ఇతరత్రా అన్ని రకాల సమర్థతలు ఉన్నా, కుటుంబపరిస్థితులు కారణంగా, సోదరసభ్యులతో పోటీచేయడాన్ని ఒకరికి నిరాకరించడమనేది కూడా దురదృష్టకరమైన పరిస్థితి అని కూడా మనమంతా ఏకీభవిస్తాము. ఇలాంటి పరిస్థితులు నైతికంగా అవాంఛనీయమైనవిగా తలపోస్తాము. అంతేకాదు. ఆర్థికంగా ఇది అసమర్థతకు దారితీస్తుంది. స్వల్పసంఖ్యలో లభించే మేధావులను ఉత్తమంగా వినియోగించుకొనవీయడం వల్లనే ప్రభుత్వం ఇప్పటికంటె విరివిగా ఖర్చు చర్యలు తీసుకోవాలని, కుటుంబాల రాబడికి ఆదనపుమొత్తాలను చేర్చి, కుటుంబ ప్రోత్సాహాన్ని మరింతగా పెంచడానికి కృషి చేయాలనికూడా మనలో అనేకమందిని కోరుతున్నాము. ఉపాధ్యాయులుగా జీవించే వారికి, ఇది వారి విధ్యుక్తధర్మాలలో ఒకభాగమని కూడా తెలుసు.

ఒక ఆశయంగా, ఆశయ సాధన విధానంగా ఇది స్వతహాగా వాంఛనీయమని మనం పరిగణించినా, ఇదే అంతిమ లక్ష్యమని అంగీకరించడానికి మనలో పెక్కుమంది సిద్ధపడరని నాకు తెలుసు. అవకాశసమానత్వం విస్తృతంగా ఉండాలని మన వాంఛ. అయితే మనం గ్రంగా ఈ ఆశయ సాధనకు మిగిలినవన్నీ త్యాగంచేయా లనడానికి మనం సిద్ధంగా లేము: మన అభిప్రాయంలో కీలకమైన వ్యత్యాసాన్ని చూపుతున్నందున, దీనిని గురించి కొంత వివరించడం అవసరం.

వివిధ కుటుంబాల పిల్లలలో డబ్బుకు సంబంధించిన వ్యత్యాసాలు లేకపోయినా, వాతావరణం విజ్ఞానానికి సంబంధించిన ప్రయోజనాల వ్యత్యాసం కొంత అయినా ఉంటుంది. అన్యోన్యంగా, లోకజ్ఞానంతో జీవించే దంపతుల పిల్లలకు ఉన్నంత మంచి అవకాశాలు, లోకజ్ఞానం లేకుండా అన్యోన్యత లేకుండా జీవించే దంపతుల పిల్లలకు ఉండవు. అయితే ఈరకమైన అసమానత్వాన్ని సరిదిద్దడానికిగాను కుటుంబం అనే వ్యవస్థను విచ్ఛిన్న చేయడానికి మనలో ఎంతమంది ఛస్తపడతారు? ప్లేటో మహాశయుడు చెప్పిందేమంటే పోషణలో అసమానత్వం తొలగించడానికిగాను పిల్లలు పుట్టగానే తల్లి దండ్రుల నుంచి వేరుచేయాలని సమష్టి వాదులలో అతివాదులుకూడా ఆయన చెప్పినట్టుగా చేయడానికి తటపటాయిస్తున్నారు. దీనికి సంబంధించినంతవరకు అన్వయించాలి—బ్రువ్వాకావాలి అనే ధోరణిలో ఉన్నారు. మొత్తం మీద కుటుంబం అనే దానిని రద్దుచేయడం అనేది చాలా తీవ్రమైన వాదన. కనుక దానినిగురించి వాదించడం వృథా శ్రమ కాగలదు.

అయితే ఆచరణలో ఇంతకంటె ప్రముఖమైన ప్రాధాన్యంకలిగిన అంశాలలో ఆశయ సాధనకు సంబంధించిన చిక్కులు రావచ్చును. ఉదాహరణకు కుటుంబాల నిధులను తగినంతగా పెంచడానికి ప్రయత్నించడమనేది ఉంది; సంపత్తి అంతగాలేని తల్లిదండ్రుల కంటె, సంపత్తి కలిగిన తల్లి దండ్రులను కలిగి ఉండడంలో లాభం ఉంది. అయినప్పటికీ. అస్తి—సంపత్తి సమానంగా ఉండాలనే స్థూలాభిప్రాయం కలిగిన సమష్టివాదికి మాత్రం, ఆ వాదన చేయడానికి ఇదొక కారణంగా ఉంది. ఇతరత్రా కారణాలవల్ల, ఇలాంటి సమానత్వానికి ఇష్టపడనివారు మాత్రం ఈ కారణాన చలించి, ఇంకా సమానత్వ సాధనలో ముందుకు పోవడానికి ఇష్టపడరు వారు చెప్పేదేమంటే— కుటుంబ రాబడులను సహేతుకంగా పెంచడంద్వారా అవకాశ సమానత్వం సాధించవచ్చు. అలాంటి దృక్పథాన్ని మేమూ విశ్వసిస్తాము. అయితే ప్రోత్సాహమిచ్చే కుటుంబ పరిస్థితులను పూర్తిగా స్థంభింపజేయడానికి మేము అంగీకరించబడంటారు. అంటే సాధించదలచిన ఆశయం పట్ల స్థూలమైన వికాభిప్రాయం ఉంటుంది. కాని వాంఛనీయమైన ఇతర ఆశయాల సాధనలో పోటీగా ఈ అవకాశ సమానత్వసాధనకు ఎంతవరకు అవకాశమివ్వాలనే విషయంలో విభిన్నాభిప్రాయం ఉంటుంది.

—సశేషం

—మే నెల భారతీయుడు

లేఖలు

ఆయుర్వేద డిస్పెన్సరీల సర్వెంట్లు

ఆర్యా,

మన రాష్ట్రములో రూరల్, రెగ్యులరు ఆయుర్వేద డిస్పెన్సరీలలో పనిచేయు సర్వెంట్ల పరిస్థితి మిగుల శోచనీయముగా ఉన్నది. వీరి కేడరు శిక్షణ పొందిన, లేక శిక్షణ పొందని మేల్ నర్సింగులర్డర్లీలుగానీ, మెడికల్ అటెండెంట్స్‌గానీ పరిగణింపబడుటలేదు. వీరి జీత భత్యములు కంటింజెన్సీసులోనుండి ఇవ్వబడుచున్నవి. జీతము రూ. 10 కరువు భత్యము రూ. 18 మొత్తము రూ 28 మాత్రమే అనేక సంవత్సరములనుండి సర్వెంట్లుగా ఇచ్చుచున్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో పూర్తికాలపు ఉద్యోగులకు ఇంత తక్కువ జీతమిచ్చుట శోచనీయము.

6—10—60 నాడు జారీ చేసిన జి.వో. ప్రకారము 1—10—59 నుండి ప్రతి ప్రభుత్వోద్యోగికి కనీస కరువుభత్యము రూ. 30

మంచినీటి పథకాల అమలుకు 50 కోట్లు

ప్రతిపట్టణానికి నీటి సరఫరాకు ప్రభుత్వ నిర్ణయం: ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

నరసాపురం, మే 10: 4 వ ప్రణాళికా కాలంలో మంచినీటి సరఫరా పథకాల అమలుకుగాను రు 45-50 కోట్లు కేటాయించడమైనదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

గత గురువారం పాయంత్రం స్థానిక పురపాలకసంఘం కార్యాలయంవద్ద జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, చిన్న, మధ్యరకం పరిశ్రమలో డబ్బును పెట్టుబడిపెట్టవలసిందిగా పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సహకారపద్ధతిన వెంటనే పరిశ్రమకు సహాయం చేయడానికి ప్రభుత్వం సదా సిద్ధంగావుందని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

"4 వ ప్రణాళిక ఆఖరులోగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపట్టణానికి మంచినీటిని సరఫరా చేసేందుకు లేదా కనీసం యిబ్బందులను తిరేస్థాయిలో నా నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించుకున్నది."

తెలుగుకు ప్రాధాన్యత

"తెలుగు భాషాబోధనకు ఎక్కువమొత్తాన్ని కేటాయించడంద్వారాను, తెలుగు పండితుల హోదాను పెంచడంద్వారాను ప్రాంతీయభాష అయిన తెలుగుకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తామ. 4 వ ప్రణాళికా కాలంలో అధ్యాపకుల కొరత వుంటుంది. గనుక ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సును, 4 వ ప్రణాళిక ఆఖరులోగా 60 సంవత్సరాలకు పెంచేందుకు అవకాశముంటుంది.

వ్యవసాయదారులకు అన్ని వసతులు కల్పించేందుకు రు 18 కోట్లు కేటాయించవలసి వుంది. పారుగు రాష్ట్రాలలోకంటే ఆంధ్రప్రదేశ్‌లో సహజసిద్ధమైన మంచివసతులు, ఎక్కువ అవకాశాలు వున్నవి. సహకారభావంతో రాష్ట్రాన్ని స్వయం సమృద్ధవంతముగా చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదీ, ప్రజలదీనూ."

మంత్రి శ్రీ ఆలపాటి హామీ

పురపాలక వ్యవహారమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, మార్కెట్ భవనాలు, వగైరాల నిర్మాణానికి ఋణం మంజూరు అయ్యేట్లు చూస్తానని హామీ యిచ్చారు.

ఆయన యింకా ఇలా అన్నారు: "నరసాపురం పురపాలకసంఘం ప్రాథమికదర్యాప్తుకు ఏర్పాట్లు జరిపి, తగినంతముందుగా అంచనాలను సమర్పిస్తే, నరసాపురం మంచినీటి సరఫరాపథకాన్ని 4 వ ప్రణాళిక కాలంలో అమలు జరిపేందుకు అవకాశముంటుంది.

4 వ ప్రణాళికలో, నరసాపురం పురపాలకసంఘ, సీమెంటు రోడ్లకంటే భవనాలకుగాను ఎక్కువ మొత్తాలను కేటాయించాలి.

సభకు, మా జేచేర్మన్ డా. పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. కమీషనర్ శ్రీ కె. శేషయ్య, పురపాలక సంఘసభ్యులు మంత్రులకు ఘనస్వాగతమిచ్చారు. శ్రీ పి. లక్ష్మీకాంతం ముఖ్యమంత్రికీ, శ్రీ వి. సూర్యనారాయణ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు స్వాగతవచనాలు సమర్పించారు. ఉపాధ్యాయుల యూనియన్ తరఫున శ్రీ జె. రామకోటేశ్వరరావు, కాంగ్రెసుమండలి తరఫున శ్రీ కె. పానుమంతరావు మంత్రులకు స్వాగతవచనాలు సమర్పించారు. శాసనసభ్యుడు శ్రీ పి. శేషావతారం నరసాపురం అవసరాలను గూర్చి మాట్లాడారు.

స్వర్గీయ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు జీవిత విశేషాలనుగూర్చి, ఆయన చేసిన సేవనుగూర్చి శ్రీ రత్నంప్రాసిన "ఆంధ్రశ్రీ అల్లూరి" పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

సభకు, జిల్లాలోని శాసనసభ్యులు, ఎం. ఎల్. సి. లు పలువురు హాజరయినారు.

కార్పొరేషన్‌కు కమ్యూనిస్టు అభ్యర్థులు

నగర సమితి కార్యవర్గం పరిశీలన

హైదరాబాదు, మే 10:—ముసిసిపలు ఎన్నికలకు కమ్యూనిస్టు అభ్యర్థులనుగూర్చి హైదరాబాదు సిటీ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఇవాళ ఉదయం సమావేశమై చర్చించింది. అభ్యర్థుల జాబితాను యువజన్ సిటిజన్సు కమిటీ నికరము చేయవలసి వుంది. ఈ సంఘంలో శ్రీ మక్దూం మొహియుద్దీన్ శ్రీ కె. యల్. మహేంద్ర పార్టీ ప్రతినిధులుగా వున్నారు.

పాత పార్టీ కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యను ఉపసంహరించడానికి అప్పీలుచేసి సమావేశము ఏర్పాట్లలో పాల్గొన్న కొంతమంది పార్టీ సభ్యులను బహిష్కరించాలని సమితికి సిఫార్సు చేయాలని గూడా కార్యవర్గము నిశ్చయించింది.

జమ్మూ పట్నములో బాంబు ప్రేలుడు

జమ్మూ, మే 9: ఇక్కడికి 11 మైళ్ళ దూరంలోవున్న మీదన్‌సాహెబ్ పట్నంలో పవర్‌హౌస్‌పద్ద నేడొక బాంబు ప్రేలింది. ఈ పట్నం పరిసరాల్లో సమీపాన ఉన్నది, ఈ బాంబు ప్రేలుడులో ఎవరూ గాయపడలేదు.

పాక్-భారత్ కాన్ఫెడరేషన్

కృష్ణమీనన్ వ్యతిరేకత

శ్రీ జయపూర్, మే 9: కాశ్మీర్ విషయంలో భారత్, పాకిస్తాన్‌లు కాన్ఫెడరేషన్‌గా ఏర్పడగలవనే సూచనను మొగ్గలోనే త్రుంచివేయాలని భారత రక్షణశాఖ మాజీమంత్రి శ్రీ వి. కే. కృష్ణమీనన్ నేటి రాత్రి నొక్కి చెప్పారు.

ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ మతాతీత స్వరూపంకల భారత్‌కు, మత ప్రధానమైన పాకిస్తాన్‌కు పొత్తుకు రాజ్యాంగసంబంధమైన ఏర్పాటుఏదీ ఉండరాదన్నారు.

సైనికరక్షణ వ్యవస్థలతో పాకిస్తానుకు పొత్తు కలదనిభారత్ తటస్థదేశమని, అందుచేత ఈ రెండుదేశాల కన్ఫెడరేషన్ ప్రసక్తిలేదని ఆయన అన్నారు. అసలీప్రతిపాదన యిక్కడ ఉద్భవించలేదని, పాకిస్తాన్ సైనిక మిత్రులకే ఆ ఆలోచన తట్టిందని అన్నారు.

భారత్‌లో ఏ భాగమూ అమ్మకమునగాని, బేరానికిగాని లేదని వక్కాణించారు.

ఇతర రాష్ట్రాలవలె కాశ్మీర్‌కూడా భారత్ అంతర్భాగమంటూ స్వయంనిర్ణయాధికార ప్రసక్తే లేదన్నారు.

డాంగేవర్గం చర్యలు

పి. రామమూర్తి విమర్శ

కలకత్తా, మే 9: శ్రీ ఎస్. ఎ. డాంగే ఆయన తాలూకువర్గం భారత కమ్యూనిస్టు పార్టీని "కాంగ్రెసు చేతులో పెట్టారు"నే పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. రామమూర్తి నేడు ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పార్టీలోని వామపక్షీయులు ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ ఆరోపణ చేశారు.

దేశంలో ఈవాడు వెంకొనిఉన్న రాజకీయ, ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ ఒక విప్లవ పక్షంగా పని చెయ్యాలంటే, దాని నాయకులు కాంగ్రెసు పార్టీ శేషదేనిన సామ్యవాద నినాదాలకు తప్పదారి పట్టరాదని శ్రీ రామమూర్తి అన్నారు. కాని దురదృష్టివశాత్తు డాంగేవర్గం కొన్ని విషయాలలో కాంగ్రెసుపార్టీ వంకాను అనుసరిస్తోందని తెల్పారు.

నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఒక ఉద్యమం సాగించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో తమవాడు ఏర్పడివుంటుంటే విషమ పరిస్థితి దాని పరిధిలో మనపు ఎన్నడూ ఏర్పడ లేదని తెల్పారు.

శ్రీ గోవిందన్ నాయర్ హితవు

తిరువేంద్రం, మే 9: పార్టీ మంచి తాత్కాలికంగా తొలగించబడిన 32 మంది సభ్యులు, పార్టీ నాయకత్వాన్ని తిక్కరిస్తూ చేసిన ప్రకటనను ఉపసంహరించుకుంటే, జాతీయమండలి, వారిపై జారీచేసిన తాత్కాలిక తొంగింపు ఉత్తర్వును ఉపసంహరించుకోగలదని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియెట్ సభ్యుడు శ్రీ ఎం. ఎన్. గోవిందనాయర్ నేడు ఇక్కడ పునరుద్ఘాటించారు.

అల్ప సంఖ్యాక వర్గవారు అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని సవాలు చేస్తున్నందువల్ల పార్టీలో ఈనాడు విషమ పరిస్థితి ఏర్పడింది. కాబట్టి శ్రీ గోవిందన్‌నాయర్ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

అంబత్తూరులోని "టి. ఐ. డైమండ్ చైన్" పారిశ్రామికశాలలో ఒక దృశ్యం.

సహకారసంఘాలద్వారా క్రమబద్ధమైన విపణులు

రైతులకు లాభదాయకమని కేంద్ర వ్యవసాయమంత్రి హితవు

తంజావూరు, మే 10: సహకార సంఘాలద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న క్రమబద్ధమైన విపణులవల్ల (రెగ్యులేటెడ్ మార్కెట్లు) వ్యవసాయ ఉత్పత్తిదారులకు గొప్ప లాభమున్నదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డా॥ రామ్‌సుభాగ్ సింగ్ నొక్కి చెప్పారు.

అలాంటి విపణులు, ఒక్క వేరుశనగకే కాకుండా యితర వ్యవసాయ ఉత్పత్తులకు గూడా దేశవ్యాప్తంగా పెంపొందింపబడుతున్నాయని యిక్కడికి సమీపంలోఉన్న ఒరతవాడి పద్ద వేరుశనగ మార్కెటింగ్ మేళాకు ప్రారంభోత్సవం జరుపుతూ డా. సింగ్ తెలియజేశారు. రైతులకు సహాయకరంగా దేశంలో యిప్పుడు 25 వేల పెద్ద విపణులు పని చేస్తున్నాయని ఆయన వెల్లడించారు.

గత పద సంవత్సరాల్లోను ఆహార, వాణిజ్య పంటలక్రింద వ్యవసాయం అభివృద్ధి సాధించిందని చెప్తూ నిరుడు మూడు కోట్ల టన్నుల బియ్యం ఉత్పత్తి అయిందని కేంద్ర మంత్రి తెలిపారు.

పదేళ్లక్రితం 20 లక్షటన్నులు ఉత్పత్తి అయ్యే ప్రతి యిప్పుడు 70 లక్షల టన్నులు అయిందన్నారు.

శాస్త్ర సంబంధమైన విధానాలద్వారా ఉత్పత్తిని మరింత వృద్ధిపరచటానికి చర్యలు జరుగుతున్నాయన్నారు.

ఉత్పత్తి ఖర్చు ఆధారంగా ధరలు

వ్యవసాయ ఉత్పత్తిధరలను ప్రస్తావించి, ఉత్పత్తి వ్యయంపై అవి ఆధారపడి ఉండాలని ఆయన సూచించారు. ఒక చెంప వ్యవసాయదారుల ప్రయోజనాలను కాపాడుతూ, మరొక చెంప వినిమయదారులకు గూడా న్యాయంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఈ విషయంలో సహకార సంఘాలు తోడ్పడాలని వ్యవసాయ మంత్రి కోరారు.

అలాంటి క్రమబద్ధమైన విపణుల ఉపయోగాన్ని గుర్తించి, స్వీయ అభ్యున్నతికోసం వాటి ప్రయోజనాన్ని పొందవలసినదిగా రైతులకు ఆయన సలహా యిచ్చారు.

మదరాసు వ్యవసాయ మంత్రి శ్రీ పి. కక్కన్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మారుతున్న కాలాన్ని గుర్తించాలి

కాంగ్రెస్ వాదులకు పాటిల్ హెచ్చరిక

బొంబాయి, మే 9:—కాంగ్రెసు వారు కాలంలో వస్తున్న మార్పులను గుర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు కాంగ్రెసువట్ల నిరాదరణ చూపుతారని శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ రాజ్‌మహల్ హోటల్లో కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

కార్మికులు, రైతుల జీవన ప్రమాణాలను పెంచటం అవసరమని, వారి అభ్యుదయం యావత్తు దేశంయొక్క అభ్యుదయానికి అనుగుణంగా ఉండాలని ఆయన అన్నారు.

ఏ. ఐ. సి. సి. సమావేశానికి ముందు లోజన సోషలిస్టు కార్మికసంఘాలు 'బొంబాయి బంద్' నమ్మెచేయ తలపెట్టిన విషయమై ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్ కాంగ్రెసు ఇటువంటి చర్యలను ప్రతిఘటిస్తుందని, కార్మిక సంఘాల 'అసంతృప్తి'కి ఏ. ఐ. సి. సి. కారణం కాదని తెల్పారు.

పాకిస్తానీల ఉద్వాసన తక్షణ కర్తవ్యం

కేంద్రానికి అస్సాంకాంగ్రెస్ సూచనలు: ఢిల్లీకిరాయబారం

గౌహతి, మే 10: అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలను తక్షణం పంపివేయవలసిన అవశ్యకతనుగురించిశేంద్రప్రభుత్వానికినచ్చచెప్పటం కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి, దేశీయాంగమంత్రిగార్లవద్దకు ఒకప్రతినిధి వర్గాన్ని పంపించాలని అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘకార్యవర్గము, అస్సాం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీల సంయుక్తసమావేశం నిర్ణయించింది.

ప్రదేశ్ కాంగ్రెస్, లోగడ ఆమోదించిన ఈ తీర్మానాన్ని అమలుజరిపించవలసినదిగా కోరటానికి, భారత, పాకిస్తాన్ హోంమంత్రుల రెండవ సమావేశం ఆరంభం కావటానికిముందు దేశీయాంగమంత్రివద్దకు ఒకప్రతినిధివర్గాన్ని పంపాలనిగూడా ఈ సమావేశం నిర్ణయించింది. అస్సాంనుంచి యీ పాకిస్తానీలను స్వదేశానికి తిరిగి పంపివేసే వరకు పూర్తిచేయటానికి 1965 మే 31 ని గడువుగా నిర్ణయించాలని గూడా ప్రదేశ్‌కాంగ్రెస్ తీర్మానం, కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

పౌరుల జాతీయ రిజిస్టరు ఆధారంగా పాకిస్తానీలను ఏరివేసి వారిని తక్షణం పంపివేయాలనీ, గడువు తీరేలోగా వారికి ఉద్వాసన చెప్పటానికి వీలుగా తగినన్ని ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలనీ, తూర్పుపాకిస్తాన్ హద్దు పొడుగునా తగినంతమేర ఖాళీచేయించి దేశరక్షణకు ఉపయోగించటానికి నిషేధితప్రాంతంగా ప్రకటించాలనీ, గూడా యీ తీర్మానం సూచించింది. ముందు ముందు పాకిస్తానీల అక్రమ ప్రవేశాన్ని సమర్థంగా అరికట్టే, రక్షణ చర్యలకు తోడ్పడటానికి సరిహద్దులను నిర్మించాలనిగూడా ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం కోరింది.

లావోస్ తాటస్థ్యం

వాషింగ్టన్, మే 10: లావోస్ తాటస్థ్యంపై అమెరికా ప్రభుత్వం, వెనుకటి నూదిరి జినివా ఒడంబడికలకు దృఢంగా అంటిపెట్టుకొని ఉంటుందని, లావోస్‌రాజుకు పంపిన ఒక సందేశంలో తాను స్పష్టం చేసినట్లు అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు.

మద్రాస్, మే 10: ఇత్తడి, స్టెయిన్‌లెస్ స్టీలుపాత్రలు విరివిగా లభ్యమవుతున్నా కుండలకు, మృత్తికాపాత్రలకు గిరాకీ ఏమీతగ్గలేదు. రాష్ట్రంలో సంవత్సరానికి రు 7 లక్షల విలువగల కుండసామానులు విక్రయమవుతున్నట్లు పరిశ్రమలశాఖ ఉద్యోగద్వారా తెలుస్తోంది.

యు. పి. కాంగ్రెస్ అధ్యక్షపదవి

పోటీ తథ్యం

లక్నో, మే 10. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షపదవికి పోటీ జరగకుండా తప్పించే ఉపాయమేదీ తనకు గోచరించటం లేదని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్ నేడిక్కడ వెల్లడించారు,

తనకు, శ్రీ బనార్సీదాసుకుమధ్య సామరస్యచర్చలు జరిగాయన్న వార్తలపట్ల విచారం ప్రకటిస్తూ శ్రీ దాస్ తన మిత్రుడనీ, ఆయనవచ్చి తనతో మాట్లాడినంతమాత్రాన సామరస్య ప్రతిపాదనను గురించి చర్చించినట్లు అర్థంకాదనీ శ్రీ జైన్ చెప్పారు.

తాను ఎన్నికలో పోటీచేసే అవకాశం ఏదైనా ఉన్నదా? అన్నప్రశ్నకు లేదని ఆయన జవాబిచ్చారు.

మంత్రివర్గీయులుగాని, తిరుగుబాటువర్గం వారుగాని తమ తమ అభ్యర్థుల్ని నిర్ణయించేవరకు ప్రకటించనప్పటికీ, అర్థికమంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్తాలమధ్య పోటీ జరుగవచ్చునని తెలిసున్నది.

క్యూబాకు బ్రిటిష్ కంపెనీ బస్సులు

లండన్, మే 9 క్యూబా ప్రభుత్వం మరో 500 బస్సులకు తమ సంస్థకు అర్డరు యిస్తుందని అనుకుంటున్నట్లు లేలెండ్ మోటార్సుకంపెనీ అధ్యక్షుడు ఎర్ విలియం బ్లాక్ నేటిరాత్రి వెల్లడిచేశారు.

గత జూలైలో చేసుకున్న అనలు ఒప్పందం ప్రకారం కంపెనీ పాదానికు 450 బస్సులను పంపవలసి ఉన్నది, క్యూబా తన కిష్టమైతే మరో 1000 బస్సులను కొనుక్కోవచ్చును.

చిన్నపత్రికల అభివృద్ధి

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మే 10: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్రంలోని చిన్నపత్రికలకు ప్రభుత్వము వారి సంక్షేమార్థ సానుభూతి సహకారము వుండగలదని హామీ ఇచ్చారు. పత్రికలు, ప్రభుత్వము మధ్య సంబంధాలు బాగావుంటున్నందుకు ఆయన సంతోషమును వెల్లడించారు.

ముఖ్యమంత్రిని, వారి మంత్రివర్గమును, శ్రీ సంజీవరెడ్డిని అభినందించడానికి అఖిల వార్తాపత్రికల సంపాదకుల మహాసభ తాలూకు ఆంధ్రప్రదేశ్ ఎమర్జన్సీ ప్రెస్ అడ్వయిజరీ కమిటీ ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ సమాచారశాఖను చేపట్టిన తరువాత ఇంకా పత్రికల సమస్యలను తెలుసుకునే అవకాశము చిక్కలేదని, సాధ్యమైనంత త్వరలో పరిశీలించి చిన్నపత్రికలకు ప్రభుత్వము చేయదగిన సహాయంగూర్చి ఆలోచిస్తామని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రారంభములో ప్రెస్ అడ్వయిజరీ కమిటీ కన్వీనరు శ్రీ కె. ఆర్. పట్టాభిరాం స్వాగతము చెప్పి చిన్నపత్రికలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు.

"ధనాభావము, ప్రభుత్వప్రోత్సాహలోపము వలన చిన్నపత్రికలు, మధ్యరకము పత్రికలు అనేక చిక్కులకు లోనవుతున్నాయి. మ్యాన్ పేపరు, పేంటింగ్ యంత్రాలను సంపాదించడము కష్టంగా వుంది. రాష్ట్రంలోని చిన్న, పెద్ద పత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలకుకూడా సహాయంచేస్తే ప్రభుత్వము తగినన్ని ప్రకటనలు ఇప్పించాలి" అని శ్రీ పట్టాభిరాం చెప్పారు. ఈ సందర్భమున భారత ప్రభుత్వమునకే దివాకర్ సంఘం నియామకమును హర్షించారు.

వందన, సమర్పణచేస్తూ శ్రీ, అబీద్ అలీఖాన్ ఇన్వెస్టుమెంట్సులోపాటు చిన్నపత్రికలకు సహాయం చేయదగిన మార్గాలు అనేకము వున్నాయన్నారు. హైదరాబాద్‌లో ఎగుమతుల, దిగుమతుల కంట్రోలరు కార్యాలయం బ్రాంచిని ఏర్పాటు చేయాలని సూచించారు.

సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూద్దర్, సంపాదకులు, ప్రముఖ పత్రికా రచయితలు పుష్పవనమునకు వచ్చారు.

ఆజాద్ కాశ్మీర్‌లో ప్లెబిసైట్

పాట్నా, మే 10: షేక్ అబ్దుల్లా ముఖ్య అనుచరుడు మీర్జా అఫ్జల్‌బేగ్ నిన్న పట్నాలో గోష్ఠిజరుపుతూ "కాశ్మీర్‌లో ప్లెబిసైట్ అంటే ఆజాద్ కాశ్మీర్‌లోకూడా జరపవలెనేనా?" అన్న ప్రశ్నకు జవాబిస్తూ దేశవిభజనకు ముందువున్న జమ్మూ కాశ్మీర్ అంతటా జరపవలెనని ఉద్దేశ్యమై వున్నదన్నారు.

ప్లెబిసైట్‌కోసం ఆజాద్ కాశ్మీర్‌ను జమ్మూ-కాశ్మీర్‌లో తిరిగి చేర్చడంకునుకూడా అని అడుగగా కాశ్మీర్ అంతటా ప్లెబిసైట్ జరపడంకోసం అది అవసరమేనన్నారు.

ఎగుమతుల అభివృద్ధిలో ఆశావహమైన ధోరణి

5-వ ప్రణాళిక అంతానికి అన్యదేశ సహాయంపై ఆధారపడటం తప్పవచ్చు

న్యూఢిల్లీ, మే 10: నాల్గవ ప్రణాళిక ముగిసేనరికి అంటే 1970-71 సంవత్సరం నాటికి, భారతదేశపు ఎగుమతుల విలువ రూ 1,225 కోట్ల రూపాయలకు చేరవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లోని భారత జనాభా బృందము, భారత వ్యాపార వ్యవహారాలు మండలి ప్లానింగ్ కమిషన్‌లో ఇందుకు సంబంధించిన విభాగమూ ఎగుమతి అయే వ్యవసాయ వస్తువులలో ముఖ్యమైన పదింటి అభివృద్ధి గురించి కట్టిన లెక్కలను బట్టి ఈ అంచనా చేయటం అవుతోంది.

1963-64 లో ఎగుమతులవల్ల ఆదాయం 795 కోట్లు. ఇది క్రితం ఏడాది కంటే చాలా అధికం. ఈ సంవత్సరానికి ఎగుమతుల విషయంలో పెట్టుకొన్న లక్ష్యాన్ని మీరిపోవటం జరిగింది. ఈ పెట్టుకొన్న లక్ష్యాలనుబట్టే ఈ లెక్కలు కట్టబడ్డాయి. ఎతవతా 5 వ పంచవర్ష ప్రణాళిక చివరకు ఎగుమతులవల్ల ఆదాయం 1624 కోట్లకు పెరుగవచ్చును. దానితో మన దిగుమతి అవసరాలకు కావలసిన సొమ్ము ఈ రీత్యా లభించవచ్చు అటుపై నవదేశం విదేశీ సహాయం పై ఆధారపడవలసిన అవసరం వుండదు.

(బి. పి. ఐ)

ప్రత్యేకమైన హాట్ స్ట్రెచ్డ్ నైలాన్ కార్డ్‌లతో తయారు చేయబడిన మేన్స్ ఫీల్డ్ హై-బార్ టైర్ రోడ్ల గతుకులనుంచి, గుంటల నుంచి పరిపూర్ణ రక్షణ చేకూరుస్తుంది. ఈ టైరుకు అతి దిట్టంగా వున్న బ్రెడ్‌ను కూడా చూడండి! పట్టు అనడానికి, రీబ్రెడ్ చేయకుండానే ఎక్కువ మైళ్లు ప్రయాణం చేయడానికి వీలుగా నూటికి 5 వంతులు అదనపు రబ్బర్‌తో ఈ బ్రెడ్ తయారు చేయబడింది. మిక్కుటమైన బరువుతో వేడి ఎక్కకుండా తిరుగుతూ, మళ్లీ మళ్లీ రీబ్రెడ్ చేసినవుడు కూడా ఆకారాన్ని గాని, దృఢతరాన్ని కోల్పోవకుండా వుండే, మేన్స్ ఫీల్డ్ హై-బార్ టైరనే అడగండి.
ప్రత్యేకంగా ట్రక్కులకు, బస్సులకు బహు మంచిదని తెలిసిన మల్టీ-మైలర్ కూడా కలదు.

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

MRF
టైర్ల ఉత్పత్తిలో 50 ఏళ్ల అనుభవము కలిగివుంది
అమెరికాలోగల మేన్స్ ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ సహకారంలో నడుస్తున్న సంస్థ.

ఎక్కువ మైళ్లు రావడానికి

మేన్స్‌ఫీల్డ్

03-MRF/13 TG

సింకియాంగ్‌కు చైనీయుల వలస; పెకింగ్ యత్నం

గాంగ్టాక్, మే 10: పెకింగ్ పాలకులు సింకియాంగ్ రాష్ట్రాన్ని చైనీయులమయం చేస్తున్నారు.

ఇంతవరకు 20 లక్షలమంది సివిలైన చైనీయులు అక్కడికి పంపబడ్డట్లు యిక్కడికి వస్తున్న వార్తలు తెలుపుతున్నాయి. అక్కడివారిలో అధిక సంఖ్యాకులు అసలైన చైనీయులుకారు. వారు టర్కిష్‌జాతివారు.

సింకియాంగ్‌లోని చైనీరష్యన్ నివాసులను చైనీయులు త్వరత్వరగా పంపివేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇదిలావుండగా సింకియాంగ్‌లో రష్యా, భారీఎత్తున ఎగ్రోపారిశ్రమను రష్యా ప్రోత్సహిస్తున్నట్లు చైనా ఆరోపిస్తూనేవుంది. ఆ ప్రాంతంలో యీ ఉభయులమధ్య ఉద్రిక్తత నానాటికి హెచ్చిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ ఉద్రిక్తతను గురించిన తాజా సంఘటనను సింకియాంగ్ స్వపరిపాలనా ప్రాంతం అధ్యక్షుడు శ్రీ పె పుద్దీన్ వెల్లడించారు.

"సోషలిస్టుదేశాల సంబంధాలను పరిస్తున్న సిద్ధాంతాలను తీవ్రంగా లేచ్చిన్న సరుస్తున్నందుకు" ఆయన రష్యాపై ధ్వజమెత్తినట్లు యీ వార్తలు వెల్లడించాయి.

—నాఫెన్.

అధికార భవనాల్లో కాశ్మీర్ మాజీమంత్రుల తిష్ఠ

జమ్మూ, మే 10: మాజీ కాశ్మీరు మంత్రులు కొందరు యింకా అధికార నివాస గృహాలలో ఉన్నందుకు నిరసనగా జనసంఘ్ ఒక ఆందోళన ప్రారంభించనున్నది.

ఇటీవల బక్షీ గులాం మహమ్మద్, మరికొందరు తమ అధికార నివాస గృహాలను ఖాళీ చేశారు. కాని కొంతమంది మాజీమంత్రులింకా తమ మంత్రి పదవులనాటి అధికార నివాస గృహాలలోనే ఉంటున్నారు.

జనసంఘ్ వారిని తక్షణం ఆ ఇళ్లను ఖాళీ చేయవలసిందిగా కోరింది. (నాఫెన్)

గుండె జబ్బులు

జనీవా, మే 10: పాశ్చాత్య దేశాలలో సంభవిస్తున్న మొత్తం మరణాల్లో 31శాతం గుండె జబ్బులవల్లనని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించిన వివరాలనుబట్టి తెలియవచ్చింది.

అయితే 45-64మధ్య వయస్కులలో చాలామంది పుట్టుకతో వచ్చిన వ్యాధితో మరణించారు. (నాఫెన్)

తలనొప్పినుంచి రూఢియైన నివారణ, పొందండి

అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అత్యంగా వైద్యుని పొడర యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన పరమల బిగువును సడలించును.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD. 2 బిళ్లలు 13 న.పై. మాత్రమే

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

ప్రాథమిక విద్యా వసతుల వినియోగం

ఒరిస్సా విద్యామంత్రి హితవు: పూరిలో జాతీయ గోష్ఠి

పూరీ, మే 9: ఉచితంగా లభించబోవున్న ప్రాథమిక విద్యాసదుపాయాన్ని సమాజం వినియోగించుకునేటట్లు చేయడానికి శాసనరీత్యా నిర్బంధించే కంటే ప్రోత్సాహాలు లభించి చెయ్యటం అవసరమని ఒరిస్సా విద్యామంత్రి శ్రీ సత్యప్రియ మొహంతి నేడు మాచించారు.

నిర్బంధ ప్రాథమిక విద్యనుగూర్చి చర్చించేందుకు కేంద్రవిద్యాశాఖ ఇక్కడ ఏర్పాటు చేసిన నాలుగవ జాతీయగోష్ఠికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఈ సూచన చేశారు. మే 16 వ తేదీవరకూ కొనసాగనున్న ఈ గోష్ఠికి వివిధరాష్ట్రాలనుంచి, కేంద్ర పాలితప్రాంతాలనుంచి, ప్రణాళికాసంఘంనుంచి సుమారు 70 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కేంద్ర విద్యాశాఖకు ప్రాథమిక విద్యాస్థాపకులకు సలహాదారుగా పనిచేస్తున్న శ్రీ జె. పి. నాయక్ ఈ గోష్ఠికి డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు.

శ్రీ మొహంతి తమ ప్రసంగం కొనసాగిస్తూ ప్రస్తుతం దేశంలో సూటికి సుమారు 25 మంది అక్షరజ్ఞానం కలవారనీ, నిర్బంధప్రాథమిక విద్యను వయోజన విద్యా కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలుచేస్తే తప్ప వీరి శాతం పెరుగదనీ అన్నారు. అయితే ఈ లక్ష్యం చేరేందానికి కేవలం శాసనాలుచేసి ప్రయోజనం లేదనీ, సాంఘిక, ఆర్థిక, మానసిక అవరోధాలను నిజమైనంతగా అధిగమించాలనీ ఆయన చెప్పారు.

పాఠశాలకు వెళ్ళవలసిన వారిలో అధిక సంఖ్యాకులు పాఠశాలలో చేరితే, మిగిలినకొద్ది మందిని చేర్చించేందుకు శాసనసంబంధమైన నిర్బంధం విధించవచ్చు నని, అయితే అత్యధిక శాతంమంది పాఠశాలలో చేరడానికి ఇష్టపడకుండా ఉన్నప్పుడు నిర్బంధ పద్ధతి ప్రవేశపెట్టేముందు సచ్చెట్టం జరగాలనీ ఆయన వివరించారు.

అంతకుముందు శ్రీ జె. పి. నాయక్ మాట్లాడుతూ, రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలననుసరించి రెండవ ప్రణాళికాంతానికి అరు మొదలు 14 సంవత్సరాలలోపు వయస్సుకల బాల బాలికలందరినీ పాఠశాలలలో చేర్పించవలసి ఉన్నా, నూటికి 50 మందిని మాత్రమే చేర్పించటం జరిగిందనీ తెల్పారు.

ప్రాథమిక విద్యారంగంలో సాధించిన ఫలితాలను సమీక్షించి, మరునటి సంవత్సరం కార్యక్రమం నిర్ణయించుకునేందుకు మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంనుంది ఏటా ఇలాంటి గోష్ఠి ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఒరిస్సా విద్యాశాఖ డైరెక్టరు డా. ఎస్. మిశ్రా ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

ఇనుపఖనిజం రవాణాకు రోడ్లు

మైసూరు ప్రభుత్వానికి కేంద్ర ఆర్థికశాఖ తాఖీదు

న్యూఢిల్లీ, మే 10: ఇనుపఖనిజం రవాణానిమిత్తం వేయదలచిన నాలుగు కొత్త రోడ్లు, తాలూకు లాభనష్టాల వివరాలను తెలుపవలసిందిగా కేంద్ర ఆర్థికశాఖ మైసూరు ప్రభుత్వాన్ని కోరింది.

ఈ రోడ్ల నిర్మాణానికి కొత్తగా అందచేసిన అదనపుఖర్చు పెరిగిన మంజూరు చేయటానికి ఈ వివరాలు అవసరమని తెలిపింది.

ఈ రోడ్లు ఈ రాష్ట్రానికి చాలా ముఖ్యమైనట్టివనీ, ఈ వివరాలు సేకరించవలసటం వారు ఆలోచించి మంజూరుచేయటం ఇదంతా ఆలస్యానికి హేతువవుతుందనీ మైసూరు ప్రభుత్వ అధికారులు అంటున్నారు.

సంకీర్ణ ప్రభుత్వం

సిరిమావోకు పార్టీ కార్యవర్గం అనుమతి

కొలంబో, మే 9: శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీ ప్రాతిపదిక విధానాలకు అంగీకరించటానికి యిష్టం చూపుతున్న అభ్యుదయ శక్తులతో మిశ్రమ ప్రభుత్వాన్ని నెల్కొల్పటానికి నేడు శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీ కార్యవర్గం ఆత్మరక్షణ సంఘటనలంలో (ప్రధాని,ఆమె మంత్రిమండలికి అనుమతి నిచ్చింది.

వచ్చే సర్వ ఎన్నికల నిమిత్తం అపార్టీలతో ఎన్నిక ఒప్పందం చేసుకోవటానికి కూడా ప్రధానికి అధికారం యివ్వబడింది.

ఈ సమావేశం రహస్యంగా జరిగింది. మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు ప్రతిపాదనను ఎలుగురు మాత్రం వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

ఫియట్ '850'

టూరిన్, మే 10: ప్రఖ్యాత ఇటాలియన్ కంపెనీ 'ఫియట్' కొత్తరకం '850' కారును ఇటలీలో విక్రయించటం ప్రారంభించారు. ఇది '600', '1100' సమూనాల కార్లమధ్య భాగాన్ని పూరిస్తున్నది.

'850' సమూనా మొత్తంపీట '600' సమూనాలోనే ఉంటుంది. వెనకభాగంలో నాలుగు సిలిండర్ల నీటితో చల్లగా ఉంచబడే ఇంజన్‌ఉంటుంది.

చల్లదనాన్ని తీసుకునివచ్చే యూనిట్టు పరికరాన్ని, నీరు గడ్డకట్టుకునే స్థాయికి దిగువన 63 డిగ్రీల ఫారన్‌హీట్‌వరకు రక్షణ యిచ్చే శాశ్వత సాధనంలో మూసివేయబడి ఉంటుంది. కారును నడపటానికి బట్టీ గాలన్ పెట్రోలు 33 మైళ్ళనుండి 55 మైళ్ళ వరకు రావచ్చును.

ఈ కారు ప్రయాణం చేయగల గరిష్ట వేగం గంటకు సుమారు 75 మైళ్ళు

(నాఫెన్)

ఉట్టికెక్కలేనమ్మ!

పారిస్, మే 10: సోవియట్ ఆర్థికవ్యవస్థకు తోడ్పడటానికి చైనా నిపుణులను పంపటానికి సిద్ధంగావున్నట్లు కమ్యూనిస్టు చైనా నిన్న ప్రకటించిన ఒక లేఖలో సూచించింది. సోవియట్ ఆర్థికవ్యవస్థ పరిస్థితి చైనా కమ్యూనిస్టుపార్టీకి 'ఆందోళన' కలిగిస్తున్నదని నవచైనా వార్తా సంస్థ వెలడించింది.

సోషలిస్టు శిబిరంలోని దేశాలు పరస్పరం సహాయం చేసుకోవాలనే అంతర్జాతీయ సిద్ధాంతం దృష్ట్యా యీ సూచన చేసినట్లు యీ లేఖ తెలిపింది.

కొన్నిరంగాల్లో చైనా నిపుణుల తోడ్పాటు అవసరమని భావిస్తే, ఎంతో సంతోషంతో వారిని పంపుతాము అని యీ లేఖలో ఉంది.

అవినీతి నిర్మూలన

సంతానసంఘం సిఫార్సుల పరిశీలన

న్యూఢిల్లీ, మే 9: అవినీతి నిర్మూలనకు సంబంధించి సంతానం సంఘం చేసిన సిఫార్సులను నేడిక్కడ ఉన్నత స్థాయి అంతర మంత్రిత్వశాఖల అధికారుల సమావేశం తొందరగా పరిశీలించింది. ఈ సమావేశాన్ని దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా ఏర్పాటు చేశారు.

అందగొడులని తేలిన అధికారులపై తీసుకున్న చర్యనుగూర్చి విస్తృతంగా ప్రచారం చేయాలని సమావేశం అంగీకరించింది. అయితే అధికారులపై అధినీతి ఆరోపణను ఖచ్చితంగా నిరూపించబడిన చివరిదశలో మాత్రమే ఇది జరగాలని సమావేశ సభ్యులు భావించారు.

అవినీతి ఆరోపణల కేసులను సత్వరం పరిష్కరించటానికి వ్యవహార పద్ధతులను సవరించే విషయాన్నికూడా సమావేశంలో పరిశీలించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ జె. ఎల్. పోద్దార్, సంతానం మంత్రి కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా, పెక్కు కేంద్ర మంత్రుల కార్యదర్శులు ఉన్నారు.

దేశీయాంగశాఖ సంతానం సంఘం నివేదికను మంత్రిత్వశాఖలన్నిటికీ పంపింది. కొన్ని అప్పుడే తమ అభిప్రాయాలను పంపించాయి.

దాచుకున్న సొమ్ము

విద్యార్థులకు దానం

గౌహతి, మే 10: రిటైర్డ్ పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ముజఫర్ అలీ ఉన్నత సెకండరీ పరీక్షలో ప్రతిభావంతంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపకార వేతనాల నిచ్చే నిమిత్తం ఒక ట్రస్టునిధిని ఏర్పాటు చేయటానికి తాము జీవితమంతా కష్టపడి దాచుకున్న సొమ్మును-రు 31.500లను అస్సాం డి.సి.ఐ.కి. అందచేశారు.

ఇంగ్లీష్, చరిత్ర, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, గణితంలో అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఈ నిధినుండి నెలకు రు 15ల చొప్పున ఉపకారవేతనాల నిస్తారు. ఎక్కువ మార్కులు తెచ్చుకునే విద్యార్థినులుకూడా దీనివల్ల ప్రయోజనాన్ని పొందుతారు.

(నాఫెన్)

మంత్రి శ్రీ రఘురామయ్య

మద్రాసు, మే 11: రక్షణశాఖ ఉప మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు బెంగుళూరునుంచి నేడిచ్చటికి వచ్చారు.

కంబోడియాపై అమెరికా దక్షిణవియత్నామ్‌దురాక్రమణ

భద్రతామండలికి ఫిర్యాదు చేస్తున్నట్లు సిహనౌక్ ప్రకటన

నాంపెన్, మే 11: దక్షిణ వియత్నామ్, అమెరికాలపై కాంబోడియా భద్రతామండలికి ఫిర్యాదు చేయనున్నట్లు నొరొడామ్ సిహనోక్ ప్రకటించారు.

కాంబోడియాకుచెందిన రెండు గ్రామాలలో గత గురు, శుక్రవారాలలో జరిగిన సంఘటనలకు ఆ రెండు దేశాలూ బాధ్యత వహించవలసి వుంటుందనీ, అది దురాక్రమణచర్యలేనని సిహనోక్ అన్నారు.

కాంబోడియా, తాటస్థ్య స్వాతంత్ర్యాలకు అంతర్జాతీయపరిగణను సాధించేనిమిత్తం జినీవా మహాసభను ఏర్పాటుచేయటానికి వ్యతిరేకత చూపవద్దని బ్రిటన్ అమెరికాలను కోరవలసిందిగా తాము ఫ్రాన్సు రష్యాలకు పంపిన విజ్ఞప్తులను సిహనోక్ నేడు వెల్లడిచేశారు.

ఉత్తర బోర్నియో స్వాతంత్ర్యపోరాటం

జకార్తా, మే 10: ఉత్తర బోర్నియో స్వాతంత్ర్యసీగులు ఏప్రిల్ 19-న సుంగాయ్ లిమావు దగ్గర జరిగిన ఒక సంఘర్షణలో 72 మంది బ్రిటిష్, ఆస్ట్రేలియన్, గూర్కా సైనికులను హతమార్చారని అంతరా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ సైనికుల కలేబరాలను బ్రిటిష్ హెలికాప్టర్ ఒకటి తీసుకుపోయిందిట. సంఘర్షణానంతరం బ్రిటిష్‌సేనలు పెద్దపెట్టున దాడి ప్రారంభించగా స్వాతంత్ర్యసీగులు అడవులోకి పారిపోయారట.

మలేసియాకు సుకర్నో బెదరింపు

టుంకు హెచ్చరిక

కౌలాలంపూర్, మే 7: అధ్యక్షుడు శ్రీ సుకర్నో "మలేసియా భూభాగంలోకి తన వాలంటీర్లను పంపేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించా"లని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ పెనాంగ్‌లో అన్నట్లు మలేసియా రేడియో నేడు ఉటంకించింది.

బోర్నియోలో ఇండోనీసియా—మలేసియా సరిహద్దుకు వాలంటీర్ దళాన్ని పంపనున్నట్లు జకర్తానుంచి వచ్చిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు.

"ఇండోనీసియా నుంచి కొత్తగా వచ్చిన ఈ బెదరింపును తేలికగానే ఎదుర్కోవచ్చు" అని టుంకు తెలియజేశారు.

"మలేసియా గౌరవాన్ని, ప్రాదేశిక సమగ్రతను మన్నించినట్లయితే" అధ్యక్షుడు శ్రీ సుకర్నోతో శాంతి చర్చలు జరపడానికి టుంకు సిద్ధంగా ఉన్నారనికూడా మలేసియా రేడియో పేర్కొన్నది.

సిరియాపై బితర్ ప్రధానిగా ప్రభుత్వం

విప్లవమండలి నిర్ణయం

డమాస్కస్, మే 10: సిరియా జాతీయ విప్లవమండలి మాజీ ప్రధాని సాలా బితర్‌ను పరిపాలనాధికారం వహించవలసిందిగా కోరింది. ఇప్పుడు ఈయన ఏర్పరచే మంత్రివర్గం దేశానికి శాశ్వత రాజ్యాంగం అమోదింపబడేవరకూ అధికారంలో వుంటుంది.

బితర్ మంత్రుల నియామకం గురించి సంప్రతింపులు ప్రారంభించారు. రెండు రోజులలో కొత్తమంత్రులపేర్లు ప్రకటించబడుతాయి.

విప్లవమండలి, అధ్యక్షుడూ, ప్రస్తుత ప్రధానీ అయిన మేజర్ జనరల్ అమీన్ అల్ హఫీజ్ అధ్యక్షతనే సమావేశమై నూతన మంత్రివర్గం ఏర్పాటు గురించి నిర్ణయించింది.

సాలా బితర్ గత మార్చిలో సైనికతిరుగుబాటు దరిమిలా బాత్ సోషలిస్టు పార్టీకి అధిక ప్రాతినిధ్యంగల మూడు మంత్రి వర్గాలకు ఆధిపత్యం వహించి వున్నారు. గత నవంబరులోనే ఆయన రాజీనామా ఇవ్వటం మే. జ హఫీజ్ ప్రధాని కావటం జరిగింది.

నాగరాష్ట్రం, మణిపూర్ ప్రచార అవసరాలు

ఇంఫాల్, మే 10: నాగరాష్ట్రం; మణిపూర్‌ల అవసరాలను తీర్చటానికి సమాచార, ప్రచారశాఖలమంత్రిత్వశాఖ, అడ్వర్టయిజింగు, జిజ్ఞాయత్ పబ్లిసిటీ డైరక్టర్ల వ్యవస్థలాలకు ప్రత్యేక క్షేత్రప్రచార విభాగాన్ని నెలకొల్పనున్నది. ఈ విభాగం ఇంఫాల్‌నుండి పనిచేస్తుంది.

వీలనుబట్టి త్రిపుర, అస్సాం దక్షిణకొసనున్న ప్రాంతాలలోకూడా ఈ విభాగం తనపని సాగించవచ్చును.

అంతవరకు మణిపూర్‌లో ప్రచార్యనములను గౌహతిలోని క్షేత్రప్రచార్యన విభాగం ఏర్పాటు చేసేది. ఆ విభాగమే యావత్తు అస్సాం. నీఫా, నాగరాష్ట్రం, మణిపూర్, త్రిపుర ప్రాంతాలకు సంబంధించిన పనిని చూసుకునేది.

(నాఫెన్)

చెవిటితనంలో సౌలభ్యం

సిడ్నీ, మే 10: దాదాపు 60 సంవత్సరాలుగా మాట వినబడకుండా ఉంటూ యిటీవలనే తిరిగి మాట వినగలిగిన 65 ఏళ్ళ ఆస్ట్రేలియన్‌వ్యక్తి ఒకరు యీ మార్పు తనకెంతమాత్రం నచ్చలేదన్నాడు. "ఆధ్వనం అంతా నేను వినలేకుండా ఉన్నాను" అని పెర్సీ స్మిత్ అనే యీ సీడ్నీవాస్తవ్యుడు చెప్పాడు. అది నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నది. నగరంలోని యీ రణగుణధ్వనులు నేను వినలేకుండ ఉన్నాను.

రైలు, సొరంగంగుండా పోయినప్పుడల్లా నరాలు గంటలకొద్దీ లాగినేస్తున్నాయి." అన్నాడు జీవితం అంత గోలగాడుండటం తనకు నచ్చలేదన్నాడు. —నాఫెన్

తక్కువ వెలతో హెచ్చు నిచ్చునది యీ సిగరెట్టే



విప్పుము కాఖానా తాజా నిచ్చు యీ సిగరెట్ల పేకెట్టును.

చూడుము ఈ శ్రేష్ఠ మిశ్రమ మగు సువర్ణ వర్జీనియా పొగాకు నొక సారి.

రుచిచూడుము మేలైన దీని పొగను.

నిశ్చయించుము హెచ్చు ఖరీదుగల సిగరెట్లతో వీటిని పోల్చి వీటి విలువను.

గోల్డెన్ వర్జీనియా... ...అధిక రుచి

ACI

NTN 36/To.

మేలురకం కాఫీ గింజలతో తయారైంది
...శాస్త్రీయ పద్ధతిని వేచి పొడి చేయబడింది
...పరిశుద్ధమైనదని హామీ!



నాణ్యతకై ఎంచబడిన: దక్షిణాదిలో వండే ఒకదో రకం కాఫీ గింజలనే బ్రూక్ బాండ్ వారి నిపుణులు ఎంచుతున్నారు. మరి మీరు కొనే కాఫీ మిక్కిలి శ్రేష్ఠమైందిగా వుండాలికదా!

మంచి సువాసన, కమ్మదనం వుండేలాచేచారు: నవీన శాస్త్రీయ పద్ధతిని చేపట్టినందుననే మీరు సాటిలేని రుచి, కమ్మదనం యిచ్చి తృప్తిపరుస్తోంది!

అత్యంత పరిశుద్ధతకై గాలిచొరలేని డబ్బాలలో భద్రపరచబడి: చేతో తాకకుండా ఆరోగ్యప్రద మగు రీతిని గాలి చొరలేని డబ్బాలలో నీలు మార్చి భద్రపరచే శక్యంగాని రీతిని ప్యాక్ చేయబడి బ్రూక్ బాండ్ కాఫీ ఎంతో తాజాగా, రుచిగా కమ్మదనం అలాగే వుంచేలా నీలు చేయబడింది.

JWT&B 1293

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.